ఈనాడు
సంగారెడ్డి
మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు

పంద్రాగస్టుకు అంతా సిద్ధం

నేడు సీఎస్(రెవెన్యూ) బి.ఆర్.మీనా రాక

సంగారెడ్డి అర్బన్: పంద్రాగస్టుకు సంగారెడ్డిలోని పోలీసు పరేడ్ మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు మైదానాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి(రెవెన్యూ శాఖ) బి.ఆర్.మీనా ముఖ్య అతిథిగా రానున్నారు. ఆయన చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. గౌరవ వందన స్వీకారం పూర్తి కాగానే ఉదయం 9:30 గంటల నుంచి 9:40 వరకు మీనా సందేశం ఇస్తారు. 9:40 గంటల నుంచి పది గంటల వరకు ...మిగతా 7లో


పోలీసు పరేడ్ మైదానంలో జాగిలంతో తనిఖీలు



ఆర్థిక పరిపుష్టే.. అసలైన స్వేచ్ఛ

రాజధానికి సమీపంలో ఉండటం... అటు పారిశ్రామికంగా ఇటు వ్యవసాయ పరంగానూ అభివృద్ధి సాధిస్తుండటం జిల్లాలో ఉపాధి అవకాశాలు మెరుగుపడటానికి దోహదం చేస్తోంది. రానున్న రోజుల్లో కీలక రంగాల్లో పురోగతి సాధించడానికి ప్రణాళికలు రూపొందించి వాటిని పక్కాగా అమలు చేస్తే ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించడానికి వీలవుతుంది. ఈ తరుణంలో ప్రత్యేక దృష్టిసారించి పనులు ముమ్మరం చేస్తే ఆ ఫలాలను జిల్లావాసులకు అందించొచ్చు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తూనే... సాంకేతికతను ఉపయోగించి మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధానాలను ఇంకా వేగంగా విస్తరించాలి. ప్రధానంగా వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి కల్పన, మహిళా భాగస్వామ్యం... ఈ రంగాల్లో ప్రగతికి బాటలు వేస్తే ఎక్కువ మందికి ప్రయోజనం దక్కుతుంది. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేలా చర్యలుండాలి. నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'ఈనాడు' అందిస్తున్న కథనమిది...

ఈనాడు, సంగారెడ్డి

- కాలుష్య రహిత పరిశ్రమలతో ప్రయోజనం
- ప్రతి ఏకరాకూ నీళ్లందించే పనులు వేగంగా సాగాలి
- అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచితే మేలు
- నేడు స్వాతంత్ర్య దినోత్సవం

జిల్లాలో దాదాపు అయిదు లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. గత కొన్నేళ్లుగా కేవలం బోర్లు, వర్షాధారంగానే సాగు చేస్తూ వచ్చారు. కరవు కారణంగా పంటలు చేతికిరాక రైతు కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. ఈ దుస్థితి మారాలంటే ప్రతి ఎకరాకూ నీళ్లు అందించడమే ఏకైక పరిష్కారం. ప్రస్తుతం జిల్లాలో ఉన్న సింగూరు జలాశయం ద్వారా 37,500 ఎకరాలకు నీళ్లందుతున్నాయి. రానున్న రోజుల్లో జిల్లా మొత్తానికి గోదావరి జలాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. రాజధాని శివారులో ఉన్న గుమ్మడిదల, జిన్నారం, కొండాపూర్ తదితర మండలాల్లో కూరగాయల సాగు ఎక్కువగా ఉంది. సరైన మార్కెటింగ్ అవకాశాలు లేకపోవడంతో గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో జిల్లాలో ఆహార సంబంధ పరిశ్రమలను ప్రోత్సహిస్తే అన్నదాతలకు మేలు జరుగుతుంది. అదే సమయంలో దళారీ వ్యవస్థను నిర్మూలించి రైతన్నకు మంచి ధర దక్కేలా తమ ఉత్పత్తులను అమ్ముకునే వెసులుబాటు కల్పించాలి. మల్లన్నసాగర్ ద్వారా నీటిని సింగూరుకు తరలించి అక్కడి నుంచి ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే కార్యక్రమం వేగంగా పూర్తి చేయడంపై అధికారులు దృష్టిసారించాలి. ఇప్పటికే ఇందుకు సంబంధించి హత్నూర మండలంలో ...మిగతా 7లో



గోపాల బుడతడు


శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సంగారెడ్డిలోని శిశుమందిర్‌లో చిన్నారులు గోపాలుడి వేషధారణలో వచ్చారు. ఓ బాలుడు గోవుల వద్ద నిల్చుని ఇలా అలరించాడు. – ఈనాడు, సంగారెడ్డి

రమణీయం.. రాధాగోపాలం 3
ఈ-పాస్ పరికరాలొచ్చాయ్ 16

జిల్లాల నుంచి దూరప్రాంతాలకు బస్సులు

హుస్నాబాద్‌లో రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి


సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి హరీశ్‌రావు తదితరులు

హుస్నాబాద్: రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో రవాణా శాఖ కార్యాలయం, ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆధునికీకరణ పనులతోపాటు హుస్నాబాద్-హైదరాబాద్ మధ్య సూపర్‌లగ్జరీ బస్సు సర్వీసును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముంబయితోపాటు ఇతర దూర ప్రాంతాలకు బస్సులు నడుపుతామన్నారు. రాష్ట్రంలో బస్సు సౌకర్యం లేని 1400 గ్రామాలు ఉన్నాయని, రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు అవసరమైన ఎక్స్‌ప్రెస్, మినీ బస్సులను కేటాయిస్తామన్నారు. ప్రతి జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

సిద్దిపేట పాత బస్‌స్టేషన్‌ను మల్టీప్లెక్స్‌గా ప్రతిపాదించాం

అత్యాధునిక సౌకర్యాలతో హుస్నాబాద్ బస్టాండ్‌ను తీర్చిదిద్దాలని మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేట పాత బస్‌స్టేషన్‌ను మల్టీప్లెక్స్‌గా అభివృద్ధి ...మిగతా 7లో


పటాన్‌చెరు

గ్రామాల్లో ప్రార్థనా మందిరాలు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆలయాలు నిర్మాణాలు చేపడుతున్నామని ఎంపీపీ యాదగిరియాదవ్ అన్నారు. ఈ మేరకు రామచంద్రాపురం మండలం బండ్లగూడ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణపనులు పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో ఆలయాలు విరివిగా నిర్మించడానికి కావలసిన నిధులు సమకూర్చడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

రేషన్ అక్రమాలు చెల్లవిక!

- బయోమెట్రిక్ ద్వారా సరకులు
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



రేషన్ దుకాణాలకు అందించిన బయోమెట్రిక్ యంత్రం


తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న తూకం యంత్రాలు

న్యూస్‌టుడే, జిన్నారం

చౌక ధరల దుకాణాలకు ఎంత సరకు వస్తుంది? ఎన్ని వస్తువులు ఇస్తున్నారు? అనే అనుమానాలు ఇక భవిష్యత్తులో ఉండవు. వచ్చే సరకులకు, పంపిణీ చేస్తున్న దాని లెక్కలు పక్కాగా ఉండబోతున్నాయి. చాలా వరకు అక్రమాలకు చెక్ పడనుందని అధికారులు అంటున్నారు. దీనికి కారణం చౌక ధరల దుకాణాల నుంచి సరకులు తీసుకుపోయే వినియోగదారులకు న్యాయం జరిగేలా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటానికి ఏర్పాట్లు చేశారు. మండలంలోని 26 చౌక ధరల దుకాణాలకు సంబంధించిన పరికరాలు అధికారులు అందించారు. దీంతో ఆయా దుకాణాల పరిధిలోని 13445 మంది వినియోగదారులకు మేలు జరుగనుంది.

పాత పద్ధతికి స్వస్తి...

రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చే నిత్యావసర సరకులు నూతన పద్ధతిలో అందిస్తారు. ప్రధానంగా బయోమెట్రిక్ పద్ధతిని అనుసరించటం వలన ఎవరికి ఎన్ని వస్తువులు ఇచ్చారో తెలిసిపోతుంది. బయోమెట్రిక్ యంత్రానికి తూకపు యంత్రానికి అనుసంధానం ఉంటుంది. రేషన్ దుకాణాల వారీగా లబ్ధిదారుల పేర్లు ముందే నమోదు అవుతాయి. సంబంధిత వ్యక్తి దుకాణానికి వెళ్లినపుడు అతని పేరును తీస్తారు. వెంటనే సంబంధిత లబ్ధిదారు తన వేలి ముద్రను యంత్రంపై పెట్టగానే సరుకులు ఇవ్వటానికి అనుమతి వస్తుంది. ఒక కుటుంబానికి చెందిన ముగ్గురి వేలి ముద్రలు తీసుకుంటారు. నెలనెలా ఆ ముగ్గురు వెళ్లి సరకులు తీసుకునే వీలు ఉంటుంది. కొత్త వారు వెళితే యంత్రం పనిచేయదు. దీంతో ఒక దుకాణానికి ఎంత సరకులు వచ్చాయి? ఎంత మందికి ఇచ్చారు? ఎన్ని సరకులు ఇచ్చారనేది సులభంగా తెలుసుకునే వీలుంటుంది. ఇది ఆన్‌లైన్ చేయటం వల్ల ఉన్నతాధికారులు సైతం దుకాణాల వారీగా నిఘా పెట్టవచ్చు. గతంలో సాధారణ తూకపు యంత్రాలతో సరకులు ఇచ్చేవారు. రికార్డులు కూడా చేతితో రాసేవారు. దీంతో అనేక అనుమానాలు ఉండేవి. ఇప్పుడా అవకాశం లేదు. రేషన్ సరకుల పంపిణీ పారదర్శకంగా ఉంటుందని అధికారులు అంటున్నారు.

దుకాణాలకు చేరిన యంత్రాలు...

ఇప్పటికే బయోమెట్రిక్ యంత్రాలు, తూకపు పరికరాలు చౌకధరల దుకాణాలకు వెళ్లాయి. దుకాణాల వారీగా లబ్ధిదారుల వివరాలు యంత్రాలలో పొందు పరిచి అనుసంధానం చేస్తున్నారు. జిన్నారం మండలంలో ఇప్పటికీ 50 శాతం వరకు పనులు పూర్తి అయినట్లు అధికారులు అంటున్నారు. భవిష్యత్తులో రేషన్ సరకుల పంపిణీపై ఫిర్యాదు వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు.

ప్రక్రియ వేగంగా... –శివకుమార్, తహసీల్దార్

మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రక్రియ వేగంగా సాగుతోంది. వచ్చే నెల నుంచి అన్ని దుకాణాల్లో నూతన పద్ధతిలో సరకులు ఇవ్వాల్సి ఉంటుంది. దీని వల్ల మంచి ఫలితాలు వస్తాయని భావిస్తున్నాం. ప్రతి దుకాణదారు సహకరించాలి.

హలో ఈనాడు



సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు

పటాన్‌చెరు	: 8008573228
పటాన్‌చెరు అర్బన్	: 8008573229
రామచంద్రాపురం	: 7093981590
జిన్నారం	: 8008573231
గుమ్మడిదల	: 8008573232

న్యూస్‌టుడే, పటాన్‌చెరు అర్బన్:

సమస్య: పటాన్‌చెరు సాయిరాంకాలనీలో అంతర్గత రహదారులు బురదగా మారాయి.

–జగన్, పటాన్‌చెరు

సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చూస్తాం.

–వెంకటరమణ, గ్రేటర్ ఏఈ

సమస్య: పటాన్‌చెరు ఆల్విన్‌కాలనీలో తాగునీరు మురికిగా వస్తుంది. –సతీష్, ఆల్విన్‌కాలనీ

సమాధానం: మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకుంటాం.

–వినోద్‌కుమార్, జలమండలి డీజీఎం

సమస్య: పటాన్‌చెరు పోస్టాఫీసు మార్కెట్ నుంచి పటాన్‌చెరు వెళ్లే రహదారి మురుగు మయంగా మారింది.

–రాఖేష్, పటాన్‌చెరు

సమాధానం: ఆ రహదారిలో మురుగు తొలగించేలా చర్యలు తీసుకుంటాం.

–వెంకటరమణ, గ్రేటర్ ఏఈ

కూరగాయల ధరలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: దోసకాయ రూ. 40, దొండకాయ 30, బంగాళదుంప 20, చామదుంప 40, టమాట 50, బెంగళూరువంకాయ 20, వంకాయ 40, తెల్లవంకాయ 40, క్యాబేజి(ఒకటి)25, క్యాలిఫ్లవర్(ఒకటి) 30, గోకరకాయ 40, క్యాప్సికం 50, పచ్చిమిర్చి 60, బెండకాయ 40, కాకరకాయ 40, చిక్కుడుకాయ 40, బీరకాయ 40, కీర 30, క్యారెట్ 60, బొబ్బరికాయ 40, బీన్స్ 60, సొరకాయ 20, బీట్‌రూట్ 30, నిమ్మకాయలు(6) రూ.10, మునగకాడలు(5) రూ.20

ఎంఎంటీఎస్ సమయాలు



పటాన్‌చెరు అర్బన్: (ఆదివారం రోజు వేళల్లో మార్పులు తప్పనిసరి)

లింగంపల్లి నుంచి ఫలక్‌నుమా: 4.25, 05.55, 6.30, 7.05, 7.45, 8.23, 9.00, 9.25, 10.05, 10.45, 11.30, 12.00, 12.40, 13.10, 13.20, 14.30, 14.50, 15.45, 16.08, 16.25, 17.05, 17.35, 18.10, 18.35, 19.15, 19.38, 20.20, 20.45, 21.10, 21.45, 22.25 (చివరిది సికింద్రాబాద్ వరకూ మాత్రమే)

లింగంపల్లి నుంచి హైదరాబాద్ : 5.25, 5.50, 6.38, 7.20, 8.00, 8.43, 9.19, 9.55, 10.29, 11.05, 11.48, 12.30, 13.05, 15.00, 16.13, 17.15, 18.09, 18.40, 19.01, 19.55, 21.00, 21.55, 22.45

తొట్టెల ఊరేగింపు

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: రామచంద్రాపురం మార్కెట్ నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని కార్పొరేటర్లు అంజయ్య యాదవ్, సింధూ ఆదర్శ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. తొట్టెలను పట్టుకొని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని హోటళ్లలో సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. బస్టాండు ఇతర జనసామర్థ్యం ఉన్న ప్రాంతాల్లో కూడా విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

రామచంద్రాపురం రూరల్: తెలంగాణ విమోచనాదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బైండ్లకుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం రామచంద్రాపురం భాజపా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాగం భిక్షపతి, మల్లేష్, నర్సింలు, చంద్రయ్య, రవికాంత్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

జిన్నారం: ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమయ్యాయి. విద్యాలయాలలో సందడి నెలకొంది. మంగళవారం వేడుకల నేపథ్యంలో ఇప్పటికే విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సాధన చేయించారు. సోమవారం సెలవు అయినా కొందరు సిబ్బంది ఉండి ఏర్పాట్లు చేశారు. మండల రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్‌స్టేషన్‌లలో వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

భక్తులతో హోరెత్తిన 'బొంతపల్లి'


అమ్మవారి వద్ద కుంకుమార్చనలు చేసుకోవడానికి వేచి ఉన్న భక్తులు


అన్నప్రసాద వితరణ చేస్తున్న మహారాష్ట్ర భక్తులు

న్యూస్‌టుడే, గుమ్మడిదల: ఆలయాలకు నిలయమైన బొంతపల్లి శ్రావణమాసం మూడవ సోమవారం భక్తులతో హోరెత్తింది. బొంతపల్లిలోని ప్రధాన ఆలయమైన వీరభద్ర స్వామి ఆలయానికి ఉదయం నుంచే భక్తుల తాకిడి మొదలైంది. వాహనాలు నిలుపుకోవడానికి స్థలం లేని పరిస్థితి ఏర్పడింది. వీరభద్రస్వామి ఆలయానికి భక్తులు భారీగా తరలిరావడంతో దర్శనాలకై గంటల తరబడి వేచి ఉన్నారు. భక్తులు రాజగోపురం బయట వరకు బారులు తీరి కనిపించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ పెరుగుతూనే ఉంది. ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, భద్రకాళీ అమ్మవారికి అర్చనలు చేశారు. గర్భగుడిలో స్పర్శపూజకు సైతం భక్తుల తాకిడి ఎక్కువగానే కనిపించింది. ఆలయ ప్రాంగణంలో సామూహిక అభిషేకాలు చేసుకోవడానికి రెండు గంటలు వేచి ఉండాల్సి వచ్చింది. భద్రకాళీ అమ్మవారి సామూహిక కుంకుమార్చనలకు సైతం వేచి ఉండడం కనిపించింది. భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకున్నారు. ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, ఛైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్త శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెంట్లు నరేందర్‌రెడ్డి, వీరేశంలు భక్తులకు ఇబ్బందులు రాకుండా సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పథకాలు

ఐడీఏ బొల్లారం, జిన్నారం: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని తెరాస మండల అధ్యక్షుడు వి హనుమంతరెడ్డి అన్నారు. ఐడీఏ బొల్లారంలో 27 మంది గొల్ల కురుమ సంఘాల సభ్యులకు గొర్రెలు అందించిన తరువాత స్థానిక నేతలతో కలిసి మాట్లాడారు. ప్రస్తుత విధానాల వల్ల కుల వృత్తుల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నేతలు రవికుమార్, సంజీవ్‌యాదవ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి బోనాలు

ఖాజీపల్లి, జిన్నారం: ఖాజీపల్లిలో సోమవారం పెద్దమ్మతల్లికి బోనాల వేడుక నిర్వహించారు. ఈ మేరకు గ్రామ శివారులోని అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం ఘటం ఊరేగింపు, సాయంత్రం బోనాలతో అమ్మవారి ఆలయానికి ఊరేగింపుగా మహిళలు గ్రామస్థులు తరలి వెళ్లారు. శివసత్తుల సందడి, పోతరాజుల విన్యాసాలు ప్రత్యేకంగా అలరించాయి. యువకులు తొట్టెల ఊరేగింపు కార్యక్రమాలు వేరు వేరుగా నిర్వహించారు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ కె రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కె బాల్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు హనుమంతరెడ్డి, సర్పంచి ఏ. మమత అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. వర్షాలు బాగా పడి పంటలు పండాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఎస్‌ఆర్‌ట్రస్టు వితరణ

రామచంద్రాపురం రూరల్ న్యూస్‌టుడే: రామచంద్రాపురం పట్టణానికి చెందిన జ్ఞానేశ్వర్‌చారి కుమార్తె వివాహానికి ఎస్‌ఆర్ ట్రస్టు అధినేత్రి గోదావరి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో నర్సింలు, రాజు, రాములు, మల్లేష్ ఉన్నారు.

గుంతల పూడ్చివేతకు చర్యలు

రామచంద్రాపురం రూరల్: రామచంద్రాపురం పట్టణపరిధిలో గుంతలు పూడ్చివేత చర్యలు తీసుకుంటున్నామని గ్రేటర్ ఇంజినీరింగ్ విభాగం ఈఈ మోహన్‌రెడ్డి చెప్పారు. ఈ మేరకు సోమవారం లింగంపల్లి కూడలిలో వాహనాలకు అంతరాయం ఏర్పడ కుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. జాతీయరహదారి వెంబడి ఏర్పడిన గుంతలను ప్రత్యేకంగా సిబ్బందితో పూడ్చివేత చర్యలు తీసుకున్నారు.

పటాన్‌చెరు



కనులపండువగా కృష్ణాష్టమి వేడుకలు





రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



బీరంగూడలోని కృష్ణుడి ఆలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: పటాన్‌చెరు, రామచంద్రాపురం మండల గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం నిర్వహించారు. ముత్తంగి గ్రామం త్రివేణి పాఠశాలలో విద్యార్థులు కృష్ణుడి వేషధారణలో అలరించారు. చిన్నారుల తల్లితండ్రులు సైతం ఆటల్లో పాల్గొన్నారు. ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వీరేంద్రచౌదరి మాట్లాడుతూ.. సంప్రదాయాలు చిన్నారులకు వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు తగ్గట్టుగా తాము గతంలో ఎలా పండగలు నిర్వహించామో అవే పద్ధతులు అవలంభిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాలినీదేవి, సతీష్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. రామచంద్రాపురం, బీరంగూడలోని కృష్ణుడి ఆలయాన్ని మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పుష్పానగేష్ సందర్శించారు. స్వామివారిని దర్శించుకున్నారు.

అమీన్‌పూర్, న్యూస్‌టుడే : శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. వివిధ గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాలలో గోమాత పూజ, శ్రీకృష్ణుడికి పూజ, ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ప్రత్యేకంగా నిర్వహించిన గోమాత పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో



పటాన్‌చెరు వాణి హైస్కూల్‌లో..

పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ఛైర్మన్ సోహన్‌లాల్, అధ్యక్షుడు దమోదర్‌రెడ్డి, కోశాధికారి సుఖ్‌దేవ్ జోషి, రాజేంద్ర తివారీ, భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌జీ రాజ్‌పురోహత్ పాల్గొన్నారు.

జిన్నారం: కృష్ణాష్టమి వేడుకలను సోమవారం మండలంలోని పలు విద్యాలయాల్లో నిర్వహించారు. ప్రధానంగా ప్రైవేటు పాఠశాలల్లో ఉత్సవ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు రాధాకృష్ణుల వేషధారణ చేసి పలు కార్యక్రమాలు చేశారు. నృత్యాలు, నాటికలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఐడీఏ బొల్లారంలోని ఆక్స్‌ఫర్డ్, శ్రీ వాగ్దేవి పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఎన్‌వీర్, కేవీఆర్ పాఠశాలలతో పాటు మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రతిభా విద్యానికేతన్, వివేకానంద పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాఠశాల నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు సుకృత్‌కుమార్, ఉదయ్‌బాస్కర్‌రెడ్డి, హరికృష్ణారెడ్డి, వెంకట్‌రావు, సార శ్రీనివాస్, కరుణసాగర్‌రెడ్డి, అనుపమ పాల్గొన్నారు.

గుమ్మడిదల: కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సోమవారం కృష్ణుడి పుట్టిన రోజును పురస్కరించుకుని గుమ్మడిదల, బొంతపల్లి, అన్నారం, దోమడుగు గ్రామాలలోని పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. గుమ్మడిదల ఏఎస్ విద్యావిహార్‌లో ఉదయం నుంచి విద్యార్థుల సందడి కనిపించింది. కృష్ణుడి వేషధారణలో చిన్నారులు ప్రత్యేకంగా కనిపించారు. గోపికలతో కృష్ణుడి ఆట పాటలు అలరించాయి.

పటాన్‌చెరు అర్బన్: పటాన్‌చెరు పట్టణంలో ఆరిజన్ టెక్నో, శ్రీవాణి, శాంతినికేతన్ హైస్కూళ్లలో కృష్ణాష్టమి పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. చిన్న పిల్లలు కృష్ణుడు, గోపిక వేషధారణలు ధరించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. కృష్ణాష్టమికి సంబంధించిన పాటల, నృత్యాలతో విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడి పూజ చేస్తున్న భక్తులు



పటాన్‌చెరు శాంతినికేతన్ హైస్కూల్‌లో..



ఆరిజన్ టెక్నో పాఠశాలలో..




ఐడీఏ బొల్లారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ..



గుమ్మడిదల ఏఎస్ విద్యావిహార్‌లో ..



గుమ్మడిదల ఏఎస్ విద్యావిహార్‌లో ..



సహాయనిధి ద్వారా ఎంతో మందికి మేలు



పత్రాలు అందిస్తున్న మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మందిని ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణానికి చెందిన సుమలతకు రూ.1 లక్ష సహాయనిధి పత్రాలు అందించారు. ఆమె అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో ముందుస్తుగా రూ.1 లక్ష మంజూరుకు సంబంధించిన పత్రాలను అమె కుంటుభ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు శ్రీధర్‌చారి పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయానికి ఆభరణాల వితరణ

బొంతపల్లి, గుమ్మడిదల: బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయానికి భక్తుడు, ధర్మకర్త మాడపు వీరమల్లేష్ ఆభరణాలను వితరణ చేశారు. సోమవారం ఉదయం వీరభద్రస్వామి, భద్రకాళీఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లకు వెండితో ప్రత్యేకంగా చేయించిన కిరీటాలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



వెండి ఆభరణాలను వితరణ చేస్తున్న భక్తుడు వీరమల్లేష్ కుటుంబ సభ్యులు

ఓటు నమోదు యంత్రాల పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

జిన్నారం: 'ఓటు సాంకేతిక లోటు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐడీఏ బొల్లారంలోని పలువురు బూత్‌లెవల్ అధికారులు ట్యాబ్‌లలో చేస్తున్న ఓటర్ల సవరణ జాబితాపై ఆరా తీశారు. పటాన్‌చెరు ఎన్నికల ఉప తహసీల్దార్ మదన్ స్వయంగా వచ్చి పరిస్థితిని సమీక్షించారు. సాంకేతిక సమస్యలతో ఓటర్ల నమోదు ప్రక్రియ ఆలస్యమౌతుందని, కొత్త ఓటర్ల పేర్లు నమోదు కావటం లేదని అన్నారు. సమస్యను ఎలా అధిగమించాలో ఆయన బూత్‌లెవల్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎం శ్రీనివాస్ ఐడీఏ బొల్లారం, ఖాజీపల్లి ప్రాంతాల్లో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు.





CLASSIFIEDS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 351/- చిల్లర ధర రూ॥ 4.10 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS OFFER

Go Gas వంట గ్యాస్ (LPG) కనెక్షన్ 5 నిమిషములలో మీ ఇంటి వద్దనే ఇవ్వబడును. (24x7) ✆ 9550825208

TENDER

SCRAP ITEMS FOR DISPOSAL

Scrap items like Mixed Assorted Iron, Manganese, Grinding Media, HRCS, Conveyor Belt, Electrical, Electrical Motor Scrap, Bearing Scrap, Aluminium, Aluminium Cable, Tyres, Batteries, Light Scrap, GI Scrap, Automobile Scrap, Refractory Bricks, Used Lubeoil / Grease Barrels, Wrapper, empty barrels etc. are available at our Units located at Ramapuram Village, Kodad Taluq, Nalgonda Dist & Sreepuram, Boincheruvupalli Village, Peapully Mandal, Kurnool Dist.. Interested parties may participate in the sale. You **may collect tender form** on payment of Rs.1,000/- (non refundable) by DD in favour of "RAIN CEMENTS LIMITED, Hyderabad" **on or before 22.08.2017.**

For further details you may contact:

K.SAMBASIVA RAO
General Manager (M.M.)
RAIN CEMENTS LIMITED
34, Rain Center, Srinagar Colony, Hyderabad - 500 073
Ph.040-40401217/ 40401234.
Mobile: 9705807711

DISTANCE EDUCATION

BA Bcom BSC MA Mcom Msc MBA MCA Msw Blisc Mlisc DCA PGDCA Ct Kcns Distance Edu. Sangareddy. ✆ 9603937005

FLAT FOR SALE

3 BHK Flat For Sale In Mahindra Ashvitha @ Kukatpally. Premium Gated Community. 82L.Contact :9581774338, 8297561862

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

PLOT FOR SALE

HMDA Residential Plots For Sale Near Shamshabad Airport, Electronic Sez. SBI Loans Avaialble. Mr.Vinod. ✆ 8179180126

హైద్రాబాద్, ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన HMDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీ గండిమైసమ్మ 'X' రోడ్స్ దగ్గర బాలానగర్ & మియాపూర్ నుండి 12KM రింగురోడ్ 1KM. Bank Loans స్పాట్ రిజి॥ ✆ 9912297624

రుద్రారం, తోషిబా కంపెనీ ప్రక్కన I.I.T & గీతం యూనివర్సిటి దగ్గర (P.T.C) మండల్‌లో గల ప్లాట్లు అమ్మబడును. 3000 ధర. 9440063363

హైద్రాబాద్ ఇల్లుకట్టుకొనుటకు అనుకూలమైన HMDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటి గండిమైసమ్మ 'X' రోడ్స్ దగ్గర బాలానగర్ & మియాపూర్ నుండి 12KM రింగ్‌రోడ్ 1KM. Bank Loans స్పాట్ రిజి॥ ✆ 9912297624

ప్లాట్లు & ఇండ్లు అమ్మబడును & కొనబడును. సంగారెడ్డి 'X' రోడ్ & Others పవనపుత్ర రియల్ ఎస్టేట్ 9440063363, 9704152707 G.V.భాస్కర్

WANTED

శిరీషా ఎస్టేట్స్, పోతిరెడ్డిపల్లిలో ప్లాట్స్/ సంగారెడ్డిలో అపార్ట్‌మెంట్ అమ్మకానికి ఉంటే మాకు తెలియచేయండి. ✆ 9492094754

JOBS

SBI Life Recruiting Unit Managers for Sanga Reddy Branch. Salary + Incentive + Allowances Qual: Any Degree + 6 Months Experience Cont: 9346523210

Wanted Computer Operators with High Speed Typing 40 Wpm Soft Tech Solutions Sangareddy. 9603041000, 8328367470

ట్రాక్టర్ డ్రైవర్ కావలెను. మా పౌల్ట్రీఫామ్‌లో పనిచేయుటకు అనుభవంగల వారు సంప్ర॥ జీతం + వసతి ✆ 9959074762/ 9502093165

నిరుద్యోగులకు శుభవార్త. హైదరాబాద్‌లో కొత్తగా ఓపెన్ చేసిన MNC కంపెనీలో పర్మినెంట్ జాబ్స్ కలవు. (Males) ఎటువంటి ఫీజు లేదు. వయస్సు 18-26. నెలకు 10-15 వేలు సంపాదన. రూమ్, ఫుడ్ ఫ్రీ. కృష్ణ ✆ 9030225252

HYD 5 స్టార్ హోటల్‌లో పనిచేయుటకు హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. జీతం: 6వే- 12వేలు. Age: 18-25 రూం+ మీల్స్ ఫ్రీ. బస్‌పాస్ ఫ్రీ. ✆ 9581678034/ 8639879970

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 9573602911/ 8341826233.

S.K.V.R. కంపెనీలో పనిచేయుటకు B.Sc (కెమిస్ట్రీ), ITI ఆల్ ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకింగ్‌బాయ్స్, సూపర్‌వైజర్, లేడి టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/- - 17,000/- PM డైరెక్ట్ సంప్ర॥ ✆ 9705549598/ 9553632447.

రావుబ్రదర్స్ చిట్‌ఫండ్స్ ప్రై॥లిమిటెట్ సంగారెడ్డి బ్రాంచ్‌లో పనిచేయుటకు అనుభవం గల ABMలు, Agents కావలెను. Cont: 9394335643

వికలాంగులకు మాత్రమే రండి కోర్స్ పూర్తిచేయ్యండి జాబ్‌లో వెళ్ళండి. వయస్సు;18-35.Qly; Ssc ఆపై @Grow. Dr.Reddy Foundation, సికింద్రాబాద్ ✆ 9000714503/ 9177787042

సదాశివపేటలోని ప్రముఖ కంపెనీలో పనిచేయడానికి అనుభవం గల I.T.I. ఫిట్టర్లు/ వెల్డర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ వెంటనే కావలెను. PF+ ESI+ వసతి+ Food. ✆ 9666578684

Paytm ekyc Update చేయడానికి Smart Phone కలిగిన యువతీ, యువకులు కావలెను. జీతం: 12,000. ✆ 9490522635

సంగారెడ్డి విద్యానగర్‌లో గల రమ్య బ్యూటీషియన్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ స్త్రీ కావలెను. Cont: 9493938292

దుర్గ TVS సంగారెడ్డిలో పూర్తి కంప్యూటర్ పరిజ్ఞానం కల్గిన లేడీ రిసెప్షనిస్ట్ మరియు వర్క్‌షాప్ మేనేజర్‌గా పనిచేయుటకు B.Tech, M.Tech, ITI మెకానికల్ Eng పూర్తి చేసుకున్న అనుభవజ్ఞులైన మరియు ఉత్సాహవంతులైన వ్యక్తులు కావలెను. ✆ 9490796981, 9676156202.

MARKETING / SALES

హైద్రాబాద్ మసాల కంపెనీ కొరకు FMCG లో అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మెదక్ జిల్లా కొరకు కావలెను. సాలరీ+TA+DA+ ఇన్‌సెంటివ్స్ ఇవ్వబడును. ఆసక్తి గల వారు సంప్ర॥ kitchenstar-masalas03@gmail.com ✆ 09505645640/ 07330647673

DRIVERS

L.B.నగర్ & ఉప్పల్ నుండి ఇస్నాపూర్ వరకు బస్సులు నడుపుటకు హెవి వెహికల్ లైసెన్స్ కలిగిన డ్రైవర్స్ కావలెను. ✆ 9848593333, 9133073333

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కేతకిలో పోటెత్తిన భక్తులు

● దర్శనం కోసం బారులు ● 30 వేల మంది దర్శనం



అమృత గుండంలో భక్తుల పుణ్యస్నానాలు



కేతకిలో దర్శనం కోసం భక్తుల బారులు

ఝరాసంగం: శ్రావణ మాసం నాలుగో సోమవారాన్ని పురస్కరించుకుని ఝరాసంగంలోని కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ప్రత్యేక వాహనాల్లో భారీ సంఖ్యలో తరలివచ్చి పార్వతీసమేత సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంతోపాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి సుమారు 30 వేలకు పైగా భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఆలయం వెనుక ఉన్న అమృత గుండంలో భక్తులు పుణ్యస్నానాలు చేసి జలలింగానికి జలం, క్షీరాలతో అభిషేకాలు చేశారు. అభిషేకాలు చేసే భక్తులు, దంపతులను యజ్ఞమంటపంలో కూర్చొపెట్టి అర్చకుల వేదమంత్రాలతో పూజలే చేయించారు. తర్వాత పార్వతీ సమేత సంగమేశ్వరుడికి దర్శించుకునేందుకు పంపించారు. ధర్మదర్శనం, రూ. 20 క్యూలైనులో గంటల తరబడి నిలబడి దర్శించుకున్నారు. దర్శనానికి వెళ్లే భక్తులను ఎస్సైలు లవకుమార్, పోలీసు సిబ్బంది చొరవ వరుసలో పంపించారు. మొక్కులు ఉన్న భక్తులు కొడెలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈవో మోహన్‌రెడ్డి, అర్చకులు, సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు విరామం లేకుండా వారీ పనుల్లో నిమగ్నమయ్యారు. వాహనాలు నిలిపేందుకు ప్రత్యేకమైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో ప్రధాన రోడ్డు పక్కనే నిలిపారు. దర్శనానికి వెళ్లే భక్తులు ఇక్కట్లు పడ్డారు. అదే విధంగా మహిళలకు శౌచాలయాలు లేక ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం, మల్లన్నగుట్టలవద్ద భక్తుల సందడి నెలకొంది.



శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న కేతకి ఆలయ అర్చకులు...

శాసనమండలి చైర్మన్ పూజలు


శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, బీదర్ ఎంపీ భగవత్‌కుబా, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ రాజమణి, తెరాస జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్‌లు కేతకి ఆలయానకి విచ్చేసి దేవతలకు మొక్కులు చెల్లించారు. గర్భగుడిలో నున్న సంగమేశ్వరస్వామికి రుద్రాభిషేకం, అర్చనలు చేశారు. ఆలయ విశిష్ఠత, మౌలిక వసతుల కల్పన అంశాలను సినీ నిర్మాత శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్‌లు శాసనమండలి చైర్మన్‌కు వివరించారు. అంతకు ముందు బీదర్ ఎంపీ కుటుంబ సభ్యులతో విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు.

ఈవో మోహన్‌రెడ్డి అతిథులను పూలమాలతో సత్కరించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో తెరాస నియోజకవర్గ బాధ్యుడు మాణిక్‌రావు, మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బస్వరాజ్, కౌన్సిలర్ రవికిరణ్, కేతకి ఆలయ మాజీ చైర్మన్లు మాణయ్యశెట్కార్, బస్వరాజ్‌పాటిల్, మండల మాజీ అధ్యక్షులు నర్సింహాగౌడ్, కేతన్‌చౌతాయి, నాయకులు పాల్గొన్నారు.

బంజారా విద్యార్థులు సత్తాచాటాలి

టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాంరాథోడ్

జహీరాబాద్ అర్బన్: ఉన్నత విద్యా పోటీ పరీక్షల్లో బంజారా విద్యార్థులు సత్తాచాటాలని టీబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాంరాథోడ్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో సోమవారం ఐఐటీలో సీటు సాధించిన జహీరాబాద్ మండలం మల్‌చెల్మతండాకు చెందిన రాజ్‌కుమార్ చవ్వాణ్, ఏయిమ్స్‌లో వైద్య విద్య సీటు సాధించిన మొగడంపల్లి మండలం రాయిపల్లితండాకు చెందిన కార్తీక్‌రాథోడ్‌లను పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లితండ్రులను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కిషన్‌పవార్, టీబేస్ నాయకులు దేవిసింగ్, కేషుసింగ్, మారుతిరాథోడ్, పాండుపవార్, రమేష్ బాణోత్, హీరాలాల్, జైసింగ్, చందర్, కిషన్ పాల్గొన్నారు.



విద్యార్థితోపాలు ఆయన తండ్రిని సన్మానిస్తున్న టీబేస్ నాయకులు



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న టీసీపీఎస్ఈఏ నాయకులు

20న చలో శంషాబాద్

సిద్దిపేట అర్బన్: కాంట్రిబ్యూటరీ పింఛను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సోమవారం పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన చలో శంషాబాద్ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. నూతన పింఛనును రద్దుచేసి పాత పింఛను కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు ఉమ్మడి పోరాటాల ఫలితంగానే కుటుంబ పింఛను సౌకర్యం సాధించుకోగలిగారని తెలంగాణలోనూ సమష్టిగా పోరాడి పాత పింఛను సౌకర్యాన్ని పునరుద్ధరించుకోవాలని సూచించారు. అందులో భాగంగా ఈనెల 20న శంషాబాద్‌లో సమరశంఖం పేరిట బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పతకాలతో విద్యార్థులు

మెదక్ కలెక్టరేట్: జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఎల్లో బెల్ట్ కటాస్ విభాగంలో పట్టణానికి చెందిన లికిత్‌కుమార్ (వెండి), సాయిసుధీర్ (కాంస్య), హర్షవర్ధన్ (కాంస్య), బ్లూబెల్ట్‌లో శ్రీచరణ్, శివసాయి, సాయిచంద్రం (కాంస్య), స్పైరింగ్ విభాగంలో లికిత్ (వెండి), ఎబినేజర్ (వెండి), వివాస్వయ్ (కాంస్య), అశ్రిల్ (వెండి), రవితేజ (కాంస్య), సీనియర్ స్పైరింగ్ విభాగంలో శ్రీవివేక్ తేజవర్ధన్ (వెండి), సాయిరేవంత్ (కాంస్యం), భానుతేజ (కాంస్య) పతకాలు సాధించారని కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని శిక్షకులు నగేశ్, ప్రతాప్‌సింగ్, అశోక్, రియాజ్, సంతోష్, నవీన్ విద్యాసాగర్ అభినందించారు.

కిక్ బాక్సింగ్‌లో ప్రథమ స్థానం



రాములు

నారాయణఖేడ్ రూరల్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో ఈనెల 13న రాష్ట్రస్థాయిలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో సిర్గాపూర్ కు చెందిన రాములు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించి బంగారు పతకం పొందినట్లు రాష్ట్ర కిక్ బాక్సింగ్ అధ్యక్షుడు రామంజనేయులు పేర్కొన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనివల్ల రాములు వచ్చే నెలలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడంపై కిక్ బాక్సింగ్ శిక్షకులు మహిపాల్, ఎస్.పోచయ్య రాములును సన్మానించారు.

జిల్లాల నుంచి దూరప్రాంతాలకు బస్సులు

(మొదటిపేజీ తరువాయి) పరచడానికి ప్రతిపాదించామన్నారు. చేర్యాల బస్‌స్టేషన్ అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. ఆర్టీసీని అభివృద్ధిలోకి తీసుకురావడం అందరి బాధ్యత అన్నారు. ఆర్టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల కోసం సిద్దిపేటలో డిస్పెన్సరీ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. రీజియన్ పరిధిలో ఐదు డిపోలు లాభాల బాటలో ఉన్నాయన్నారు. శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ డిపోను మెదక్ నుంచి కరీంనగర్ రీజియన్‌లోకి మార్చాలని విన్నవించారు. సమావేశంలో కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, కరీంనగర్ జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఆర్టీసీ ఎండీ రమణారావు, కరీంనగర్ జడ్పీ వైస్‌ఛైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, నగర పంచాయతీ ఛైర్మన్ సుద్దాల చంద్రయ్య, ఎంపీపీ భుక్యా మంగ, వ్యవసాయ విపణి ఛైర్మన్ లింగాల సాయన్న, ఆర్డీఓ శంకర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టుకు అంతా సిద్ధం

(మొదటిపేజీ తరువాయి) స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు సన్మానం, పది గంటల నుంచి 10:20 వరకు ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల శకటాల ప్రదర్శన, 10:20 గంటల నుంచి 11:10 వరకు స్థానిక విద్యాసంస్థలకు చెందిన బాల బాలికలు సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తారు. 11:10 గంటల నుంచి 11:45 వరకు వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ప్రశంసాపత్రాలు ప్రదానం, అనంతరం స్టాళ్ల సందర్శన ఉంటుందని పాలనాధికారి మాణిక్యరాజ్ తెలిపారు. పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ ఏర్పాట్లు చేశారు. వర్షం కురిసే అవకాశమున్న నేపథ్యంలో ప్రత్యేకంగా నీటికి తడవకుండా ఉండే రెయిన్ షామియాలను ఏర్పాట్లు చేశారు. ఆర్ఐ హరిలాల్, సంగారెడ్డి, కంది మండలం తహసీల్దార్లు విజయ్‌కుమార్, గోవర్ధన్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మైదానంలో ఏఆర్ కానిస్టేబుళ్లు ప్రత్యేకంగా భారతదేశం చిత్ర పటాన్ని రంగులద్దారు.



అధికారుల కోసం ప్రత్యేక షామియాన ఏర్పాటు

కిటకిటలాడిన కొమురవెల్లి ఆలయం



స్వామివారి ఉత్సవ విగ్రహాలతో పల్లకి సేవ



గర్భగుడిలో స్వామి వారికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

చేర్యాల, న్యూస్‌టుడే: శ్రావణమాసంలో చివరి సోమవారం కావడంతో కొమురవెల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అందుకు తోడు శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం కావడంతో ఆలయంలో మరింత రద్దీ నెలకొంది. గోకులాష్టమి వేడుకలను ఆలయ వర్గాలు, ఒగ్గు పూజారుల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు కళాకారులు శ్రీకృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ, కోలాటం ఆడుతూ, ఉట్టిని కొట్టారు. అనంతరం ఆలయం ముందు భాగంలో గంగరేణి చెట్టు వద్ద పెద్దపట్నం వేసి, స్వామివారి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మహాశివరాత్రి నాడు వేసిన 'పెద్దపట్నం' తలపించే రీతిలో పంచ రంగుల చూర్ణాలతో 42 వరుసల్లో పట్నం వేశారు. అంతకుముందు స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రావుల సుదర్శనం, నీల శేఖర్, ఆలయ సిబ్బంది, అర్చకులు, ఒగ్గుపూజారులు, భక్తులు పాల్గొన్నారు.



ఆలయం ఎదుట గంగరేణి చెట్టు వద్ద వేసిన పెద్దపట్నం

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మాసాయిపేట, వెల్దుర్తి: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వ్యక్తి జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందిన సంఘటన మండలంలోని మాసాయిపేటలో జరిగింది. చేగుంట ఎస్సై సత్యనారాయణ, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... మాసాయిపేట గ్రామానికి చెందిన నాయిని పరశురాంగౌడ్(46) శనివారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు ఎంతవెతికిన జాడ తెలియలేదు. సోమవారం ఉదయం మాసాయిపేట వద్ద 44వ జాతీయ రహదారి పక్కన చెట్ల పొదల వద్ద పరశురాంగౌడ్ ద్విచక్రవాహనం కనిపించడంతో పొదల్లోకి వెళ్లి చూడగా ఉరి వేసుకుని చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. పరశురాంగౌడ్ గ్రామంలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవించేవాడు. నాలుగేళ్ల క్రితం అప్పులు చేసి కూతురు పెళ్లి చేశారు. ఇటీవల అప్పులు చేసి కొడుకు నవీన్‌గౌడ్‌ను సౌదిఅరేబియాకు పంపించగా అతను అక్కడ ఉద్యోగం లభించక కొన్ని రోజులకే తిరిగి వచ్చాడు. దీంతో కొన్నిరోజులుగా పరశురాం దిగులుగా ఉండేవాడని, అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేసేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

ఆర్థిక పరిపుష్టే.. అసలైన స్వేచ్ఛ

(మొదటిపేజీ తరువాయి) భూసేకరణ మొదలు కావడం విశేషం.

పర్యావరణ హితమే కీలకం

జిల్లాలోని పటాన్‌చెరు, హత్నూర, సంగారెడ్డి, జహీరాబాద్, జిన్నారం, గుమ్మడిదల, కొండాపూర్, సదాశివపేట, కోహీర్ తదితర మండలాల్లో పరిశ్రమలు ఎక్కువగా విస్తరించాయి. వీటితో స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. కానీ కాలుష్య వ్యర్థ జలాల కారణంగా చాలామంది రైతులు సాగుకు దూరమవుతున్నారు. నీటి వనరులు విషతుల్యం అవుతున్నాయి. దీంతో పరిశ్రమలంటే ఇక్కడి ప్రజల్లో వ్యతిరేక భావన క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాలుష్యాన్ని ఆరికట్టడంతో పాటు పర్యావరణ హిత పరిశ్రమలకు పెద్దపీట వేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇటీవల పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ సైతం కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా ఇప్పటికే సుల్తాన్‌పూర్‌లో వైద్యోపకరణాల పార్కును ప్రారంభించారు. త్వరలోనే జిల్లాలో ఎల్ఈడీ పార్కు అందుబాటులోకి రానుంది. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా భూకేటాయింపులూ చేస్తున్నారు. ఇదే క్రమంలో వీలైనన్ని ఎక్కువ కాలుష్య రహిత పరిశ్రమలను స్థాపించడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి.

మహిళా భాగస్వామ్యమూ ముఖ్యమే

ప్రస్తుతం జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలు 30 శాతం మాత్రమే. వైద్య రంగంలో 54, వ్యవసాయశాఖలో 50 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. అభివృద్ధిలో వీరి భాగస్వామ్యాన్ని మరింతగా పెంచాల్సి ఉంది. జిల్లాలో మహిళా సమాఖ్య సంఘాల్లో 2.20 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరు పొదుపు పాటిస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుంటున్నారు. కానీ ఆయా రుణాలను చాలావరకు కుటుంబ అవసరాల కోసమే వాడుకుంటున్నారు. అలా కాకుండా వారు ఈ డబ్బులను ఆర్థికంగా పరిపుష్టం అయ్యేందుకు ఉపయోగించుకునేలా చూస్తే మేలు. కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేలా వారిని ప్రోత్సహించాలి. స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో ఉత్పత్తులు పెరిగేలా చేస్తే మహిళలకు ఉపాధి దొరకడంతోపాటు వారూ ఆర్థికంగా స్థిరపడతారు. జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు గత మూడేళ్ల నుంచి అందడం లేదు. వీటినీ త్వరితగతిన అందిస్తే ఆమేరకు వారికి ప్రయోజనం దక్కుతుంది. సంఘాల్లోని 50 వేల మంది మహిళలు నిరక్షరాస్యులని గుర్తించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమం కొనసాగుతోంది.

ఉపాధికి ఊతం తప్పనిసరి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగాల అవకాశాలను కల్పిస్తున్నారు. జాబ్‌మేళాల ద్వారా వారికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అందిస్తున్నారు. జిల్లాలో పెద్దయెత్తున పరిశ్రమలున్నాయి. రాబోయే రోజుల్లోనూ జిల్లా పారిశ్రామికంగా మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. ఈ క్రమంలో పరిశ్రమలతో స్థానికంగా ఉన్న కళాశాలను అనుసంధానించేలా చర్యలు తీసుకోవాలి. పరిశ్రమల్లో ఎలాంటి ఉద్యోగావకాశాలున్నాయి? అందుకు ఎలా సన్నద్ధమవ్వాలి? అనే అంశాలపై అవగాహన పెంచడంతో పాటు అవసరమైన శిక్షణనూ అందించాలి. ఇలా చేస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావడానికి దోహదం చేసినవారమవుతాం. పోటీపరీక్షలకు సంబంధించి ఎలా సన్నద్ధమవ్వాలనే విషయంలో చాలా మందికి అవగాహన ఉండటం లేదు. వివిధ సంస్థల ద్వారా వారిలోనూ అవగాహన పెంచి అవసరమైన పాఠ్య పుస్తకాలను వారికి అందుబాటులో ఉంచితే మేలు.

సాంకేతిక జోరు కొనసాగాలి...

జిల్లా యంత్రాంగం సాంకేతికతను అందిపుచ్చుకొని ఇప్పటికే పలు భిన్న ఆవిష్కరణలతో ప్రజలకు పాలనను చేరువ చేస్తోంది. ఇందులోభాగంగానే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలను క్రమంగా పెంచుకుంటూ పోతున్నారు. బ్యాంకర్లు అవసరమైన పహాణీలను నేరుగా అంతర్జాలం నుంచి తీసుకునేలా వెసులుబాటు కల్పించారు. పాఠశాలల్లోనే విద్యార్థులకు అవసరమైన ధ్రువపత్రాలు అందిస్తున్నారు. ప్రజావాణిని సైతం వినేందుకు యాప్‌నూ అందుబాటులోకి తెచ్చారు. ఈ ఒరవడిని ఇదే విధంగా కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవలను ప్రజల ముంగిటకు తేవడానికి కృషి జరగాలి. ప్రస్తుతం ఉన్న విధానాలను కొనసాగిస్తూనే...మరింత మెరుగైన వాటిని ప్రజలకు అందించాలి. మొత్తంగా ప్రజలకు ఆర్థికంగా పరిపుష్టం చేస్తూ వారికి భద్రమైన జీవనాన్ని అందించేలా కసరత్తు కొనసాగుతూనే ఉండాలి.

తల్లీ భారతి వందనం..
నీ ఇల్లే మా నందనం..!



● మార్పును స్వాగతిద్దాం.. మంచిదారిలో పయనిద్దాం

● యువత నిర్లక్ష్యాన్ని వీడాలి

● ఇల్లు, గ్రామం, దేశాభివృద్ధే.. మన లక్ష్యం

● హక్కులే కాదు.. బాధ్యతలూ ఉన్నాయ్..

మహనీయులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయులు.. మనం ఆచరించదగిన మార్గదర్శకత్వం చేసిన వారు.. నాటి స్వాతంత్ర్య సాధనలో నడుం బిగించి.. ప్రజలను చైతన్యవంతులను చేశారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించారు. వారి మాటలతో స్ఫూర్తిని రగిలించారు. నేటి తరానికి వారి మాటలు స్ఫూర్తిదాయకమే. నేటి స్వాతంత్ర్య దినోత్సవ వేళ.. ఆ స్ఫూర్తిని మనం అందిపుచ్చుకొని ముందుకు సాగాలి. జనాభాలో అధిక శాతం ఉన్న యువతపైనే దేశ భవిత ఆధారపడి ఉంది.. మార్పు ఎక్కడో కనిపించదు.. ముందు మనం మారాలి.. ఆ తర్వాత గ్రామం.. మండలం.. జిల్లా.. దేశస్థాయిలో సాధ్యమవుతుంది.. మంచి ఎక్కడ ఉన్నా గ్రహించాలి.. చెడుకు దూరంగా ఉండాలి. నిర్లక్ష్యం.. నిర్లిప్తతను విడనాడాలి. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారనే భావన నుంచి బయటకు వచ్చి.. మనమెందుకు చేయవద్దు అని ఆలోచించాలి. అప్పుడే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధ్యమవుతుంది. మన చుట్టూ ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయి. నేడు 'స్వాతంత్ర్య దినోత్సవం' సందర్భంగా సాధించిన.. సాధించాల్సిన లక్ష్యాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

న్యూస్‌టుడే, సంగారెడ్డి మున్సిపాలిటీ

సహనమే ఆయుధం.. ఓర్పుతో నిరీక్షించిన వారు తప్పకుండా విజయం సాధిస్తారు.
– మహాత్మాగాంధీ

మనమంతా భారతీయులం.. క్షణకాలం కూడా భవిష్యత్తుపై విశ్వాసాన్ని కోల్పోవద్దు
– సుభాష్ చంద్రబోస్

స్వచ్ఛభారత్.. కావాలి విజయవంతం



స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు వ్యాసరచన పోటీ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు జిల్లాలో స్వచ్ఛభారత్ కార్యక్రమం మొదట ఉద్యమంగా సాగింది. ఇందుకు 'ఈనాడు' కూడా సహకారం అందించడంతో గ్రామం, పట్టణం అన్న తేడా లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు.. అందరూ ముందుకు వచ్చి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

● స్వచ్ఛభారత్ కార్యక్రమంపై తరచూ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులు కార్యక్రమానికే పరిమితం కాకుండా తల్లిదండ్రులకు, చుట్టు పక్కల వారికి.. దాని ప్రాముఖ్యంపై అవగాహన కల్పించాలని సూచనలు ఇస్తున్నారు. ఇటీవల జిల్లా పాలనాధికారి కార్యాలయంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

● ఇది ఎవరో ఒకరు చెబితే సాధ్యమయ్యేది కాదు.. ప్రజలు తమ కాలనీలు, గ్రామాలతో పాటు నివాసాల వద్ద నిరంతరం చేపట్టాల్సిన కార్యక్రమం.. ఇందుకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు యువజన, కాలనీ సంఘాలు కూడా ముందుకు వచ్చి ప్రజలను చైతన్యవంతులను చేయాలి.

● పాఠశాలల్లో తరచూ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించాలి. దీని ఆవశ్యతను వివరిస్తే.. వారి పరిసరాల్లో కూడా చేయించేలా చూస్తారు.

శౌచాలయ నిర్మాణాలు.. లక్ష్యానికి దూరం

● జిల్లాలో మూడు పురపాలక, ఓ నగర పంచాయతీ, 457 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

● వీటిలో సంగారెడ్డి, సదాశివపేట పురపాలక సంఘాలను వంద శాతం బహిరంగ మల విసర్జన రహిత పట్టణాలుగా ప్రకటించారు. జహీరాబాద్ పురపాలికతో పాటు అందోలు-జోగిపేట నగర పంచాయతీలు సెప్టెంబరు చివరి నాటికి ఈ ఘనతను చెందాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. అందోలు- జోగిపేటలో 65 శాతం శౌచాలయాలు నిర్మించుకున్నారు. దీన్ని వేగిరం చేసేందుకు హెచ్‌ఎండీఏలో పని చేస్తున్న డాక్టర్ సుజాతను ప్రత్యేకాధికారిగా నియమించారు.

● కానీ.. గ్రామాల్లో 46 శాతం మందికి మాత్రమే శౌచాలయాలు ఉన్నట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గాల్లో వీటిని నిర్మించుకునేందుకు ఎక్కువ మంది ముందుకు రావడం లేదు.

● జిల్లాలో 2,48,837 కుటుంబాలు ఉంటే 1,50,009 కుటుంబాలకు మాత్రమే శౌచాలయాలు ఉన్నాయి. 98,828 కుటుంబాలకు శౌచాలయాలు లేవు. జిల్లాలో 54 పంచాయతీలు వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకున్నారు.

● స్వచ్ఛభారత్ కింద శౌచాలయం నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 12 వేలు ఆర్థికసాయం అందిస్తుంది.

● ఇందుకోసం జిల్లా యంత్రాంగం వద్ద రూ. 14 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయి.

● 2018 మార్చి లోగా వంద శాతం శౌచాలయాలు నిర్మించి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మార్చాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు.

● పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు యూనిసెఫ్ సహకారంతో రూ. 66.50 లక్షలు అందించింది. దీంతో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజలను చైతన్యవంతులను చేసి లక్ష్యాన్ని సాధించాలి.



సంగారెడ్డిలో పూర్తైన శౌచాలయం

నాకెందుకులే.. అనే భావన విడనాడాలి



● 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 15,25,628 జనాభా ఉంది. ఇందులో పురుషులు 7,76,432 మంది, మహిళలు 7,49,594 మంది ఉన్నారు. వీరిలో 30 ఏళ్లలోపు ఉన్న వారు 4.70 లక్షల మంది ఉన్నారు. జిల్లాలో యువతీ, యువకులు అధిక శాతం మంది ఉన్నారు.


● పట్టణాలు, గ్రామాల్లో చిన్నపాటి సమస్యలు పరిష్కరించుకునేందుకు కూడా రాజకీయ నాయకులు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎవరో రావాలని.. ఆ సమస్యను పరిష్కరించాలనే భావన అందరిలోనూ బలంగా నాటుకుపోయింది.

● నేటి యువత దీన్ని విడనాడాలి. అన్నీ అధికారులు, ప్రజాప్రతినిధులే చేయాలంటే కుదరదు.

● చిన్నపాటి సమస్యలు.. రోడ్లపై మొరం పోసి మన ఇంటి ముందున్న దాని గుంతలు పూడ్చడం, స్వచ్ఛభారత్ కింద ముళ్ల పొదల తొలగింపు, చెత్త తొలగింపు, ఇంటి ముందు వృథాగా నీరు పోతుంటే కుళాయిని కట్టేయడం... వృథాగా వెలుగుతున్న బల్బును ఆర్పేయడం లాంటి వాటికి ఎవరో వచ్చి పరిష్కరించాల్సిన అవసరం లేదు. యువతీ, యువకులు పట్టుదలతో సంఘటితంగా సాధించవచ్చు.

● సెలవు రోజుల్లో, ఆదివారం, లేకపోతే వారంలో ఒక రోజు స్వచ్ఛంద కార్యక్రమాలకు సమయం కేటాయించుకోవాలి. ఇందుకు కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాల వారు ముందుకు వచ్చి కార్యక్రమాలు చేపట్టాలి.

విద్యార్థి దశ.. లక్ష్యాన్ని మరవొద్దు



పరీక్ష రాస్తున్న పదో తరగతి విద్యార్థులు

● జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే విద్యతోనే సాధ్యం.. విద్యార్థులు కొందరు ఎంచుకున్న లక్ష్యాన్ని విస్మరించి.. పక్కదారి పడుతున్నారు. ఇది సరైన విధానం కాదు.

● జిల్లాలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండగా.. ఇంటర్మీడియట్, డిగ్రీలో ఉత్తీర్ణత శాతం తగ్గుముఖం పడుతోంది.

● 2016-17 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 20,331 మంది పరీక్ష రాయగా 18,220 మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లా రాష్ట్రంలో పదో స్థానంలో నిలిచింది.

● ఇంటర్మీడియట్‌లో జిల్లాలో 2016-17 సంవత్సరంలో 10,779 మంది పరీక్ష రాయగా.. 6,165 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు 957 శాతం) మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో 19వ స్థానంలో నిలిచింది.

● జిల్లాలో పది ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 16,186 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 8,127 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.

● ఇంటర్మీడియట్, డిగ్రీలలో అధ్యాపకుల పోస్టులు ఖాళీ ఉండడం, పదో తరగతి తరువాత విద్యార్థులకు స్వేచ్ఛవచ్చినట్టు భావించి.. లక్ష్యాలను విస్మరించడం ఫలితాలు తక్కువగా రావడానికి ప్రధాన కారణాలు.

హరితహారం.. సాగాలి ముందుకు..



సంగారెడ్డి: మొక్కలు నాటుతున్న విద్యార్థులు

● జిల్లాలో 1.54 కోట్ల మొక్కలు నాటాలని అధికార యంత్రాంగం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

● జులై 12వ తేదీ నుంచి ప్రభుత్వం హరితహారం కార్యక్రమం అధికారికంగా ప్రారంభించింది.

● ఇందుకు శాఖల వారీగా టార్గెట్ విధించి మొక్కలు నాటేలా చేయాలని ఆదేశాలు కూడా ఇచ్చారు.

● జిల్లాలో ఆశించిన స్థాయిలో హరితహారం కార్యక్రమం ముందుకు సాగడం లేదు.

● ఇప్పటి వరకు 26 మండల్లాలో 85.01 లక్షల మొక్కలను మాత్రమే నాటారు.

● జియో ట్యాగింగ్‌లోనూ జిల్లా వెనకబడే ఉంది. 17 శాతం మొక్కలకు మాత్రమే ట్యాగింగ్ చేయగలిగారు.

● మొక్కలు నాటడంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ముందుంది. ఇక్కడ 6.90 లక్షల మొక్కలు నాటాల్సి ఉండగా 2,00,929 లక్షల మొక్కలను నాటారు.

● హరితహారం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు, కాలనీల సంఘాలు, యువజన సంఘాలను భాగస్వాములను చేయాలి.

● ఇంటి ముందర నాటిన మొక్కలను ఆ ఇంటి వారే బాధ్యతగా నీరు పోసి పెంచేలా చైతన్యవంతులను చేయాలి.

● ఇది ఎవరి కోసమనో భావించకుండా.. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా గుర్తించాలి.

ఆదర్శం.. మద్యానికి దూరం



అంగీకార పత్రం అందుకుంటున్న ఖమ్మంపల్లివాసులు

● జిల్లాలో చాలా గ్రామాలు మద్యానికి దూరంగా ఉంటున్నాయి. మద్యం.. కుటుంబాల్లో వివాదాలకు కారణమవుతుందని.. గ్రామాల్లో వివాదాలకు హేతువుగా మారుతుందని గుర్తించారు.

● ఇప్పటికే జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా ప్రకటించి, పునరావాస ప్రక్రియ చేపడుతున్నారు.

● పుల్కల్ మండలంలో బస్వాపూర్, ఉప్పరిగూడెం, సుల్తాన్‌పూర్ గ్రామాల్లో గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామంలో మద్యం అమ్మకాలను నిషేధించారు. బస్వాపూర్‌లో పిరమిడ్ ఆధ్యాత్మిక కేంద్రం నిర్వాహకులు వీరిని చైతన్య వంతులను చేశారు. గ్రామస్థులు ప్రతిజ్ఞ చేసి.. పాటిస్తున్నారు. మునిపల్లి మండలం గొర్రెగాట్, చిన్నచెల్మెడ, ఖమ్మంపల్లి గ్రామాల్లో కూడా ఏళ్లుగా మద్య నిషేధం కొనసాగుతోంది. గొర్రెగాట్ గ్రామంలో ప్రజలు 15 సంవత్సరాలుగా మద్యానికి దూరంగా ఉంటున్నారు. ఇక్కడ విధించిన జరిమానా డబ్బులతో చావిడి కట్ట నిర్మించారు.

● ఈ గ్రామాల స్ఫూర్తి అన్ని గ్రామాల్లోనూ రావాలి. మద్యం తాగమని ప్రతిజ్ఞ చేసి.. ఆచరించాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. అప్పుడే గాంధీజీ కలలుగన్న గ్రామాల్లో ప్రశాంత వాతావరణం వెల్లివిరుస్తుంది.

చిన్నారులు.. చిత్రాలు



ఎండీ షైబాజ్, అందోలు



అరుణ్, అందోలు గురుకుల పాఠశాల

అమర వీరుల త్యాగఫలం

బానిస సంకెళ్లను ఛేదించి..
అమర వీరుల త్యాగానికి ప్రతీకగా
ఏటేటా జరిపే ఈ సంబరం
స్వాంతంత్ర్య దినోత్సవం
సమరయోధుల పోరాటాల బలం
అమర వీరుల త్యాగఫలం
బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం
మన స్వాతంత్ర్య దినోత్సవం

– టి.కిషోర్, పదో తరగతి, జడ్పీహెచ్ఎస్, డాకూర్

ఆశయాలను సాధిద్దాం

గగనాన ఎగురుతోంది జాతీయ జెండా
అవని అంతా పులకించెనంటా
సహనాన్నే ఆయుధంగా మలుచుకొని
అమరవీరులు చేసిన త్యాగఫలం
స్వాతంత్ర్యమే మన బలం..
వారి ఆశయాల మధుర ఫలం
గగనాన హరివిల్లులా చిరునవ్వు చిందిస్తూ
ఎగురుతోంది త్రివర్ణ పతాకం
నవ భారతానికి ఇదే మా ప్రణామం

– కె.విజయ, పదో తరగతి, జడ్పీహెచ్ఎస్, డాకూరు



కందిపప్పు గింజపై వేసిన జాతీయ జెండా చిత్రం

పప్పుగింజపై జాతీయాభిమానం

సూక్ష్మ కళాకారుడికి రూపకల్పన



శ్రీనివాస్

పెద్దశంకరంపేట: మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండల కేంద్రానికి చెందిన అవుసుల శ్రీనివాస్ సూక్ష్మ కళానైపుణ్యంతో వినూత్నంగా జాతీయాభిమానాన్ని చాటాడు. పంద్రాగస్టు సందర్భంగా 3 మి.మీ.ల కందిపప్పు గింజపై మువ్వన్నెల జెండా బొమ్మను గీసి దానికి రంగులు వేశాడు. దీనిపై ఇండియా అనే ఆంగ్ల అక్షరాలను రాసి అభిమానాన్ని చాటుకున్నాడు. ప్రత్యేక సందర్భాల్లో సూక్ష్మ కళాఖండాలు తయారు చేయడం హాబీగా మార్చుకున్న శ్రీనివాస్ ఈ పంద్రాగస్టు సందర్భంగా వినూత్నంగా సూక్ష్మకళా రూపం తయారు చేసి పలువురిని ఆకట్టుకున్నాడు.

స్వార్థ చింతనను వీడుదాం..



జన హృదయం రగిలించి
ప్రతి గుండెను మండించి
సమర యోధుల
ఆశయాలను సాధిద్దాం..
మహోన్నత బాటలో పయనిద్దాం
తపించాలి అఖిల భారతావని కోసం
రవి కిరణపు వెలుగుల్లో విలువల దారుల్లో
పల్లె పట్నం సంఘటితమై..
సత్ సంకల్ప భావనతో స్వార్థ చింతన వీడి
దేశ విలువను పెంచుదాం
ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుద్దాం

– పూర్ణ కృష్ణ, ఉపాధ్యాయుడు, సంగుపేట


మువ్వన్నెల జెండా



ఎగురవే ఎగురవే మువ్వన్నెల జెండా
ఎగురవే ముచ్చటగా గగనాన నిండా
మూడు రంగుల తోడ మురిపాలు పంచగా
జాతికీర్తిని విశ్వవ్యాప్తం చేయగా
ఏడు పదులలోన నీనీడ నిలువంగా
వేడుకై భారతికి 'హారతులు' పట్టంగా
నాలుగు దిక్కులలోన నడయాడి తిరుగంగా
జాతి గర్వించె.. మది నిండుగా..
గాంధీ, నెహ్రూ, బోసు కలల సామ్రాజ్యమై
లాల్, బాల్, పాల్ రసరమ్య గీతమై
భారతమ్మకు నిండు బంగారు తొడుగువై..

– మహ్మద్ షరీఫ్, ఉపాధ్యాయుడు, తొగర్‌పల్లి

రాజకీయ నిర్లిప్తత సరికాదు



● మనం ఎన్నుకున్న ప్రజాప్రతినిధులే మనలను పాలిస్తారు. వారిలో ఉత్తములను ఎన్నుకునేందుకు ఐదేళ్లకు ఓ సారి అవకాశం వస్తుంది. జిల్లాలో యువ ఓటర్లే ఎక్కువ మంది ఉన్నారు. సమర్థులైన నాయకులను ఎన్నుకునే బాధ్యత వారిపై ఉంది.

● ఉమ్మడి జిల్లాలో మొత్తం 19,35,982 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో పురుషులు 9,78,949, మహిళలు 9,56,905, ఇతరులు 128 మంది ఉన్నారు. వీరిలో యువ ఓటర్లు 32 శాతం వరకు ఉంటారు. వీరే ప్రజాప్రతినిధుల ఎన్నికలో కీలక పాత్ర పోషిస్తారు. వీరి ఓట్లే విజయానికి కీలకం అవుతున్నాయి.

● 2014 ఎన్నికల్లో జిల్లా కేంద్రమైన సంగారెడ్డి నియోజకవర్గంలో 1,92,896 మంది ఓటర్లు ఉండగా, 1,48,198 మాత్రమే ఓటు వేశారు. మిగతా వారు ఎన్నికలను పట్టించుకోలేదు.

● ఓటు వేయని వారిలో ఎక్కువ మంది యువతీ, యువకులే ఉన్నారు. రాజకీయాలు అంటే అయిష్టత ఉన్న వారు ఓటు వేసేందుకు దూరంగా ఉంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు..

● చదువుకున్న యువతీ, యువకులు రాజకీయాల్లోకి రావాలి. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో వారి ప్రాణాలను త్యాగం చేశారు. మరికొందరు ఉద్యమంలో జైలు జీవితం గడిపారు. నేటి యువత వారి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి ఉత్తమ పాలన సాగించాల్సిన అవసరం ఉంది. యువత తలుచుకుంటే ఓటింగ్ శాతం కూడా పెరుగుతుంది.

సంరక్షణం.. లోకక్షేమం ప్రాణామం

కంటోన్మెంట్, న్యూస్‌టుడే

నగరంలో మనిషి ఆరోగ్యకరమైన ఊపిరి పీల్చుకోవాలంటే మొక్కలకు, చెట్లకు ఊపిరులూదాలి. మొక్కలను నాటాం.. పనైపోయింది.. అనుకోకుండా మొక్క నాటి.. వృక్షంగా ఎదిగేలా.. నీళ్లు పోసి.. పశువుల బారిన పడకుండా ట్రీగార్డును ఏర్పాటు చేసి.. ఇంట్లో పసిపిల్లల్లా బాధ్యతాయుతంగా సాకితే .. అప్పుడు నగరజీవికి ప్రాణాధారమవుతాయి. ఈ బాధ్యతలను సికింద్రాబాద్ కార్ఖానాలోని వెంకటరాంనగర్ కాలనీకి చెందిన ప్రభాకర్ తాళ్లూరి ఆధ్వర్యంలోని 'లోకక్షేమం ఫౌండేషన్' సంస్థ నిర్వర్తిస్తూ మన్ననలు అందుకుంటోంది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని భావించారాయన. స్నేహితులతో కలిసి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రపరిచారు... ఇంకుడు గుంతలను తవ్వించారు... మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షిస్తున్నారు. గత వైభవంగా ఉండే ఆహ్లాదకర, పర్యావరణహితమైన నగర వాతావారణాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా సంస్థ సభ్యులు పనిచేస్తున్నారు. కుటుంబ పోషణకు ఆయన ప్రైవేటు సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు 'లోకక్షేమం ఫౌండేషన్' ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలను చేపడుతున్నారు.

ఇంకుడుగుంతలు 70 ఏర్పాటు

తన స్నేహితులతో కలిసి 2015లో సికింద్రాబాద్‌లో లోకక్షేమం ఫౌండేషన్‌ను ప్రభాకర్ ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఓలిఫెంటా బ్రిడ్జి పరిసరాలతోపాటు నగరంలోని వివిధ ప్రధాన రహదారుల్లో అపరిశుభ్రంగా ఉండే పాదబాటలను శుభ్రపరిచేవారు. సంస్థ తరఫున జూపార్కు, పాత కమిషనరేట్ కార్యాలయం, గోషామహల్ పోలీస్ మైదానాలతోపాటు పోలీసు శాఖకు సంబంధించిన వివిధ కార్యాలయాలతోపాటు మారేడుపల్లి, కొంపల్లి, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో సుమారు 70 ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయించి ప్రముఖుల ప్రశంసలు పొందారు. అనంతరం సుచిత్ర చౌరస్తా సమీపంలోని గాయత్రినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన 200 మొక్కలకు క్రమం తప్పకుండా నీరుపోస్తు వాటిని సంరక్షించారు. సుచిత్ర చౌరస్తా మొదలు కొంపల్లి వరకు 44వ నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన 500లకుపైగా మొక్కలను సంరక్షించే బాధ్యతను చేపట్టారు. ఈమేరకు 1,000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఓ వాటర్ ట్యాంకు వాహనం ద్వారా పేట్ బషీరాబాద్ ఠాణాలోని బోర్‌వెల్, గాయత్రినగర్ సమీపంలోని వాటర్ ప్లాంట్ల నుంచి నీరు తీసుకొని మొక్కలను సంరక్షిస్తున్నారు.



రహదారి పక్కన ట్రీగార్డులు, దాతల పేర్లతో ఉన్న మొక్కలు



ప్రభాకర్

- మొక్కలకు నీళ్లు పోసి.. ట్రీగార్డులు బిగించి కాపాడుతున్న సంస్థ
- ఇంకుడుగుంతల ఏర్పాటు, స్వచ్ఛ పాదబాటల సేవానిరతి

కంటోన్మెంట్ ప్రాంతంలోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్, ఏడబ్ల్యూహెచ్‌వో ఏ, బీ, సీ సెక్టార్ కాలనీల్లో బోర్డు యంత్రాంగం 'హరితహారం' కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం 800 మొక్కలను ఏర్పాటు చేయించింది. ఫౌండేషన్ సంవత్సరంపాటు నీరందించింది. పలువురు పర్యావరణ ప్రేమికులు ఇందుకుగాను విరాళాలను అందించేందుకు ముందుకొచ్చారు. ఒక్క మొక్కను నాటి ట్రీగార్డును ఏర్పాటు చేసి, సంవత్సరంపాటు సదరు మొక్కకు నీరందించేందుకు రూ. 900 ఖర్చవుతుందని ప్రభాకర్ ద్వారా తెలుసుకుని, నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 100మందికి పైగా పౌరులు ఆన్‌లైన్ ద్వారా సంస్థకు విరాళాలను అందజేశారు. కంటోన్మెంట్‌లోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్ లోని అంతర్గత రహదారుల్లో రోడ్డుకు ఇరువైపులా 115 మొక్కలను వాటి చుట్టూరా ట్రీగార్డులను ఏర్పాటు చేయించి దాత పేరుతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయించారు. మొక్కకు సంబంధించిన స్థితిగతులను ఫొటోల రూపంలో ఎప్పటికప్పుడు ఆయా దాతలకు పంపిస్తున్నారు. దాతలు తమ మొక్కలను చూసుకునేందుకు చిరునామా ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలను గూగుల్‌లో అందుబాటులో ఉన్న 'జియో ట్యాగ్'కు అనుసంధానం చేశారు. దీనిద్వారా దాతలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి మొక్కల వద్దకు చేరుకోవచ్చని ఆయన చెబుతున్నారు. ఒకవేళ ఏదైనా కారణం వల్ల దాత అందించిన విరాళంతో ఏర్పాటు చేసిన మొక్క చనిపోతే తిరిగి వారివద్ద నుంచి డబ్బులను తీసుకోకుండానే ఆ స్థానంలో సంస్థ తరఫున మరో మొక్కను ఏర్పాటు చేసి దాన్ని సంరక్షిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఆన్‌లైన్ విరాళం.. మొక్కలకు 'జియోట్యాగ్'

త్వరలో.. 30 కి.మీ.

- పట్టాలెక్కనున్న మెట్రో
- మియాపూర్ నుంచి నాగోల్ వరకు పనుల పూర్తికి సీఎం ఆదేశం
- యుద్ధప్రాతిపదికన అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ నిర్మాణం

ఈనాడు, హైదరాబాద్



మెట్రో రైలును పాక్షికంగా అందుబాటులోకి తెచ్చేందుకు శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. మియాపూర్ నుంచి నాగోల్ వరకు రాకపోకలు ప్రారంభించడానికి రెండు కారిడార్లలోని మిగిలిన పనులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు హైదరాబాద్ మెట్రోరైలు, ఎల్ అండ్‌టీ మెట్రోరైలు అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కారిడార్-1లో మియాపూర్ - అమీర్‌పేట ..13 కి.మీ., కారిడార్-3లో నాగోల్ - అమీర్‌పేట.. 17 కి.మీ. మార్గాలను సిద్ధం చేస్తున్నారు. నవంబరు నెలాఖర్లో ప్రధాని ప్రారంభించే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నట్లు సమాచారం. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించాలని సీఎం మంత్రి కేటీఆర్‌కు సూచించారు.

ఈ మార్గాలు అందుబాటులోకి వస్తే మియాపూర్‌లో మెట్రో ఎక్కితే నాగోల్ వరకు చేరుకోవచ్చు. కాకపోతే అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్‌లో దిగి రైలు మారాల్సి ఉంటుంది. మెట్రో అనుకున్న సమయానికి ప్రారంభం కావాలంటే ప్రస్తుతం అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ కీలకం కావడంతో ఇక్కడ 24 గంటలూ 800 మంది కార్మికులు శ్రమిస్తున్నారు. పనులను మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ఆదివారం ఇంజినీర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎండీ వెంట ఎల్ అండ్‌టీ మెట్రో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.పి.నాయుడు, చీఫ్ ఇంజినీర్ డీవీఎస్ రాజు, ఎస్ఈ విష్ణువర్ధన్‌రెడ్డి, జీఎం బి.ఎన్.రాజేశ్వర్, సీనియర్ ఇంజినీర్లు, అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

- ప్రయాణికులు ఒక కారిడార్ నుంచి మరొక కారిడార్‌లోకి మారడానికి అనువుగా విశాలమైన మెట్లు, స్కైవేస్ సౌకర్యాలు కల్పించాలని ఇంజినీర్లను ఆదేశించారు.
- నిరక్షరాస్యులు, శారీరక వైకల్యమున్న వారికీ అర్థమయ్యేలా సులభమైన సంకేతాలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.
- రోజుకు 30వేల మంది ప్రయాణికులు ఈ స్టేషన్‌ని ఉపయోగిస్తారని, వారికి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఖాళీ స్థలాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, మెట్లు సిద్ధం చేయాలన్నారు.
- రహదారి మార్గంలో పాదచారుల బాటలు, బస్సులు, ఆటో, ఇతర వాహన మార్గాలను అనుసంధానించే విధంగా సర్వీస్ రోడ్లు, ఫీడర్ బస్సు సౌకర్యాలకు రూపలక్పన, సుందరీకరణ పనులకు ట్రాఫిక్ నిపుణుల సంప్రదించాలని నిర్దేశించారు.
- అమీర్‌పేట స్టేషన్‌కు ప్రయాణికులు చేరుకోవడానికి వీలుగా గ్రీన్‌ల్యాండ్స్, పంజాగుట్ట, యూసుఫ్‌గూడ, మైత్రివనం, ఎస్ఆర్‌నగర్ ప్రాంతాల నుంచి వాహనాల రాకపోకలకు వీలుగా కూడళ్లను అనుసంధానం చేయాలన్నారు.

ఇలా ఉంటుంది...

- *అమీర్‌పేట ఇంటర్‌ఛేంజ్ స్టేషన్ కారిడార్-1 (మియాపూర్- ఎల్‌బీనగర్), కారిడార్-3 (నాగోల్-రాయదుర్గం) అనుసంధానించే ఒక ప్రత్యేకమైన స్టేషన్. 2 లక్షల చ.అ.విస్తీర్ణంలో ఎన్నో ప్రత్యేక వసతులతో నిర్మిస్తున్న ఈ స్టేషన్ దేశంలోనే అతి విశిష్టమైన మెట్రో స్టేషన్‌గా మెట్రో ఎండీ పేర్కొన్నారు.*
- *ఫ్లాట్‌ఫారం ఎత్తు 92 అడుగులు .. పైకప్పు ఎత్తు 112 అడుగులు. ఆధునిక విమానాశ్రయాలను తలపించేలా అధునాతనమైన ఉక్కు స్తంభాలతో, రూఫింగ్ పరికరాలతో నిర్మాణం చేపడుతున్నారు.*
- *స్టేషన్ మూడు అంతస్తుల్లో నిర్మిస్తూ అనుసంధానిస్తున్నారు. పైన కారిడార్-1 వెళితే.. కింద కారిడార్-3 రైళ్లు వెళతాయి. సాంకేతిక హంగులతో గదులు, ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ గేట్లు, టికెటింగ్ గదులు ఉంటాయి. ఇరువైపులా 16 లిఫ్టులు, 12 ఎస్కలేటర్లు, 12 మెట్ల దారులు ఏర్పాటు చేస్తారు.*

మహా మార్పు!

అనుమతుల తిప్పలు తప్పాయ్ ● తెలంగాణ ఎక్స్‌లెన్స్ పురస్కారానికి ఎంపిక

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)లో మహా 'మార్పు'. అనుమతుల తిప్పలు తప్పాయ్. కార్యాలయాల చుట్టు చెప్పులరిగేలా తిరగాల్సిన పని లేదు. అడిగినంత మాముళ్లు సమర్పించుకొని జేబులు గుల్ల చేసుకోనక్కర్లేదు. కూర్చున్న చోటు నుంచే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ధ్రువీకరణ పత్రాలను పొందొచ్చు. ఇది నిజం. డెవలెప్‌మెంట్ పర్మిషన్ మేనేజ్‌మెంట్ సిస్టం(డీపీఎంఎస్) ప్రజల కష్టాలకు చెక్ పెట్టింది.. రాష్ట్ర ప్రభుత్వంచే శభాష్ అనిపించుకుంది. ఈ ఏడాది తెలంగాణ ఎక్స్‌లెన్స్(టెక్స్) పురస్కారానికి ఎంపికైంది.

ఒకప్పుడు..! హెచ్ఎండీఏ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో లేఅవుట్లను అభివృద్ధి చేయాలన్నా.. 12 మీటర్ల ఎత్తుకు మించి భవనాలు నిర్మించాలన్నా కచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వీటితోపాటు భూ వినియోగ మార్పిడి, పెట్రోల్ బంకుల ఏర్పాటు, ఆక్యుపెన్సీ తదితర ధ్రువపత్రాల కోసం వందల కొద్దీ దరఖాస్తులు వస్తుంటాయి. ఇదే హెచ్ఎండీఏకు ప్రధాన ఆదాయ వనరు. వీటన్నింటిని నిబంధనల ప్రకారం 30 రోజుల్లో పరిష్కరించాలి. పర్యవేక్షణ లేమిని ఆసరాగా చేసుకొని సంబంధిత అధికారులు రెచ్చిపోయేవారు. దరఖాస్తుదారుల నుంచి అందినకాడికి దండుకునేవారు. అనుమతుల కోసం వెళ్తే జేబులు గుల్ల కావడం ఖాయమన్న భావన నెలకొంది. అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన హెచ్ఎండీఏకు ఆదాయం తగ్గిపోయింది.

ఇప్పుడు..! ప్రధాన ఆదాయ వనరు అనుమతుల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లుగా హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులు గుర్తించారు. ప్రజలకు భరోసా కల్పించేలా ఏం చేస్తే బాగుంటుందనే అంశంపై కసరత్తు చేశారు. చివరకూ మాన్యువల్‌గా కాకుండా ఆన్‌లైన్‌లోనే అనుమతులను జారీ చేయాలని నిర్ణయించారు. ఆ మేరకు నయా విధానం డీపీఎంఎస్‌కు శ్రీకారం చుట్టారు. ఇంటి దగ్గరే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేసి.. నిర్ణీత రుసుం చెల్లిస్తే సరి. సరాసరి ఆ దరఖాస్తు సంబంధిత అధికారి వద్దకు వెళ్తుంది. అంతా సక్రమమే అనుకుంటే అనుమతులు ఇచ్చేస్తారు. ఆ సమాచారం దరఖాస్తుదారుడికి చేరవేస్తారు. అనుమతి పత్రాలను ఆన్‌లైన్‌లోనే ప్రింట్ అవుట్ తీసుకోవచ్చు. ఒకవేళ ఏమైనా పత్రాలు అవసరమైతే వాటిని అందజేయాల్సిందిగా అధికారులు సూచిస్తారు. పది రోజుల్లోపే అనుమతులను జారీ చేసేస్తున్నారు.

అంశాలు	వచ్చిన దరఖాస్తులు	అనుమతి ఇచ్చినవి
భవన నిర్మాణాలు	681	340
భూ వినియోగ మార్పిడి	104	32
లేఅవుట్లు	194	103
గేటెడ్ కమ్యూనిటీ	19	05
ఎన్‌వోసీ(పెట్రోల్ పంపులు)	18	08
ఆక్యుపెన్సీ సర్టిఫికేట్	05	02

(గమనిక: వివరాలు ఈ నెల 13 వరకు)

ఆ అవకాశం లేదు..! డీపీఎంఎస్‌తో ఇంకో అంశమేమిటంటే.. పదే పదే అవి లేవు.. ఇవి లేవంటూ తిప్పలు పెట్టే అవకాశం లేదు. ప్లానింగ్ అధికారికి ఒక్కసారి మాత్రమే కొర్రీ పెట్టొచ్చు. రెండోసారి నేరుగా ప్లానింగ్ డైరెక్టర్‌కు వెళ్లిపోతుంది. అక్కడ కూడా దరఖాస్తు పరిష్కారం కాకపోతే నేరుగా కమిషనరే పరిశీలిస్తారు. ఇదీ కాకుండా తమ దరఖాస్తు ఏ దశలో ఉందో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. ఎందుకు తిరస్కరించారో కూడా సవివరంగా పేర్కొంటారు. ఎవరైనా పరిశీలించుకోవచ్చు. కమిషనర్ చిరంజీవులు ఆరా తీస్తున్నారు. జాప్యం చేస్తున్న సిబ్బందిపై దృష్టి పెడుతున్నారు. నయా విధానంతో హెచ్ఎండీఏ అంటే ప్రజల్లో భరోసా పెరిగిందనే చెప్పాలి. ఇన్నోవేషన్ విభాగంలో రాష్ట్ర ప్రభుత్వం డీపీఎంఎస్‌ను ఈ ఏడాది తెలంగాణ ఎక్స్‌లెన్స్ పురస్కారానికి ఎంపిక చేసింది. ఆగస్టు 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ అవార్డును కమిషనర్ చిరంజీవులు స్వీకరించనున్నారు.

చేజారిన చేవాణి



చేతికొస్తోంది!

చేవాణితో ప్రతి ఒక్కరికీ విడదీయరాని బంధం ఏర్పడింది. డిజిటల్ లావాదేవీలు పెరిగాక వినియోగం, అవసరం మరింత ఎక్కువైంది. ఈ నేపథ్యంలో మీరు కష్టపడి కొనుక్కున్న మీ కలల చేవాణిని చోరులు కొల్లగొట్టారు. మీరు డీలా పడిపోయారు. కష్టపడి కొన్నాం.. ఎంతో సమాచారాన్ని పొందుపరిచాం.. ఇప్పుడెట్లా అని బాధపడిపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేయకుండా.. ఫిర్యాదు మాత్రమే తీసుకున్నారు. కేసు నమోదు చేస్తే బీమా వచ్చే అవకాశం ఉందన్న మీ ఆశలు అడియాశలయ్యాయి. చేవాణి చోరీ సంఘటనల్లో బాధితుల పరిస్థితి మెజార్టీ ఇలాగే ఉంది. ఎస్సార్‌నగర్ నేర విభాగం పోలీసులు చేస్తున్న కృషి కారణంగా 6 నెలల్లో 300 మంది బాధితుల చేవాణులు చేజిక్కడం విశేషం.



పోయిన ఫోన్‌ను అందజేస్తున్న పోలీసు అధికారులు

న్యూస్‌టుడే, అమీర్‌పేట

చోరీకి గురైన చేవాణి ఐఎంఈఐ నంబర్లను పోలీసులు అన్ని మొబైల్ సంస్థల సర్వీస్ ప్రొవైడర్లకు పంపుతారు. సర్వీస్ ప్రొవైడర్లతో పోలీసులు వ్యవహరించే తీరు కూడా పోయిన చేవాణిలను గుర్తించడంలో ఎంతో కీలకం. దొంగిలించిన ఫోన్లను చోరులు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరు. ఎవరికో ఒకరికి అమ్మేస్తారు. ఇలా కొన్న ఫోన్లలో ఏఏ నెట్‌వర్క్‌లకు చెందిన నంబర్లను వాడుతున్నారో సర్వీస్ ప్రొవైడర్లు పోలీసులకు అందిస్తారు. చరవాణి ఎక్కడుందో, ఎవరి చేతుల్లో ఉందో తెలుసుకునే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వారిని కనిపెట్టి స్వాధీనం చేసుకుంటున్నారు. ఎస్సార్‌నగర్ పోలీసులు ఈ ప్రక్రియలో సమర్థంగా వ్యవహరిస్తుండటం వల్ల, పోయిన పలు చరవాణులను తిరిగి స్వాధీనం చేసుకోగలుగుతున్నారు. అత్యంత ఖరీదైన పలు బ్రాండ్ల ఫోన్లను స్వాధీనం చేసుకోగలిగారు.

ప్రయోగం విజయవంతం

చరవాణుల చోరీ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ఎస్సార్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, డీఎస్సై శ్రీనివాస్ వాటిని కనిపెట్టడం కోసం ప్రత్యేక బృందాన్ని నియమించారు. ఎప్పటికప్పుడు సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా సమాచారం సేకరిస్తారు. సమాచారం ఆధారంగా తమ సిబ్బందిని పంపుతూ చరవాణులను స్వాధీనం చేసుకుంటున్నారు. చోరీ చేసిన ఫోన్లను అమాయకంగా, తెలియక కొనుగోలు చేసిన వారిని పోలీసులు వదిలేస్తున్నారు. తమకు ఫోన్ అమ్మిన వ్యక్తిని కొనుగోలుదారులు గుర్తించే పక్షంలో నిందితులను, కావాలనే చోరీ ఫోన్‌లను కొనుగోలు చేసేవారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారు. ఇటీవల 15 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

- సత్ఫలితాలనిస్తున్న ఎస్సార్‌నగర్ పోలీసుల ప్రయోగం
- 6 నెలల్లో 300 సెల్‌ఫోన్లు స్వాధీనం.. తిరిగి అప్పగింత
- ఆనందం వ్యక్తం చేస్తున్న సంబంధికులు



శభాష్ శ్రీనివాస్

ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హోంగార్డు శ్రీనివాస్‌కు ప్రత్యేకించి పోయిన చరవాణులను గుర్తించే పనిని అప్పగించారు. అతను 24 గంటల పనిచేస్తూ ఉన్నతాధికారుల ప్రశంసలందుకుంటున్నాడు. ఇటీవల రూ.3 లక్షల విలువ చేసే 20 ఖరీదైన చేవాణులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా శ్రీనివాస్ పని తీరును ప్రశంసించారు. క్రైం విభాగంలో కంప్యూటర్‌పై పనిచేస్తూ పోయిన చరవాణుల ఐఎంఈఐ నంబర్లును ఆయా సర్వీస్ ప్రొవైడర్లకు పంపడం, తిరిగి వాటి సమాచారాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించడం, పోయిన చరవాణి ఏ ప్రాంతంలో ఉందో గుర్తించడం, వివరాలను అధికారులకు అందిస్తుండటంతో స్వాధీనం చేసుకొనే ప్రక్రియ సులభతరంగా మారిందని డీఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

రహదారులపైనే విక్రయం

చోరీ చేసిన చరవాణులను దొంగలు ఎక్కువగా రోడ్లపైనే విక్రయిస్తుంటారు. ఇందుకు వారు బాలలను ఎంచుకుంటున్నారు. తమ ఇంట్లో ఇబ్బందులున్నాయని, తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడుతున్నారని, తమ వద్ద ఉన్న విలువైన చేవాణిని తక్కువ ధరకే ఇస్తామని చెప్పే బాలలు అమాయకులకు చరవాణులను అంటగడుతుంటారు. ఇలా కొనేవారే ఎక్కువగా మోసపోతున్నారు. మరి కొన్ని సందర్భాల్లో చోరీ ఫోన్లను రాష్ట్రం దాటిస్తుంటారు. నగరంలోని జగదీష్ మార్కెట్‌లో చోరీ చేవాణులను కొనుగోలు చేసే రెండు ముఠాలు పనిచేస్తున్నాయని ఎస్సార్‌నగర్ పోలీసులు గుర్తించారు.

నగరంలో సంచరిస్తున్న ముఠాలు

మల్లేపల్లి సమీపంలోని మాంగార్ బస్తీ, మీర్‌పేట సమీపంలోని నందనవనం ప్రాంతాలకు చెందిన కొన్ని ముఠాలు నగరంలో చరవాణులను ఎక్కువగా చోరీ చేస్తున్నాయని ఎస్సార్‌నగర్ పోలీసులు గుర్తించారు. రద్దీ ప్రాంతాలతో పాటు రైతుబజార్లు, బల్కంపేట ఎల్లమ్మ దేవస్థానం, రద్దీ బస్‌స్టాప్‌లు, వారాంతపు సంతల వద్ద వీరు హస్తలాఘవం ప్రదర్శిస్తున్నారు. తస్కరించడంలోనూ ఈ ముఠాలు చిన్నారులను వాడుకొంటున్నారు. ఒక్క ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లోనే చరవాణి చోరీలపై రోజూ 5-6 ఫిర్యాదులందుతుండడం గమనార్హం.

నమ్మలేకపోయాను: లావణ్య

ఎంతో ఇష్టంతో కొనుక్కున్న ఫోన్ పోవడంతో ఏడుపొచ్చింది. పోలీసులకైతే ఫిర్యాదు చేశాను కాని దొరుకుతుందనే నమ్మకం లేదు. అయితే ఫోన్ దొరికిందని, వచ్చి తీసుకుపొమ్మని ఠాణా నుంచి ఫోన్ వస్తే నమ్మలేకపోయాను. తిరిగి ఫోన్ దక్కడం ఎంతో సంతోషంగా ఉంది.

నాన్న ప్రేమగా కొనిచ్చారు: మజర్

నాన్న ఎంతో ప్రేమగా ఫోన్ కొనిచ్చారు. ఇటీవల బస్సులో ప్రయాణిస్తుండగా దాన్ని ఎవరో దొంగిలించారు. చాలా బాధేసింది. పోలీసులకు ఫిర్యాదు చేశాను. మరో ఫోన్ కొనుక్కుందామనుకునేలోపు తన ఫోన్ దొరికినట్టు కబురొచ్చింది. ఎంతైనా నాన్న కొనిచ్చిన ఫోన్ కదా... ఆనందంగా ఉంది.

సుపరిణామం..!



- అంతటా పెరుగుతున్న 'హాజరు'
- విధులకు సకాలంలో అధ్యాపకులు
- ఇంజినీరింగ్‌లో సక్రమంగా తరగతులు
- జేఎన్‌టీయూహెచ్‌లో ఫలితాలిస్తున్న బయోమెట్రిక్

ఈనాడు, హైదరాబాద్

జేఎన్‌టీయూహెచ్‌కు న్యాక్ గుర్తింపులో మంచి గ్రేడ్ వచ్చేందుకు బయోమెట్రిక్ విధానం కలిసిరానుంది. వర్సిటీ వీసీగా ఎ.వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటినుంచి బయోమెట్రిక్ విధానంపై దృష్టి పెట్టారు. తరగతులు సక్రమంగా జరగాలంటే అధ్యాపకులు సకాలంలో విధులకు హాజరుకావాలని గుర్తించారు. బయోమెట్రిక్ విధానాన్ని బోధకులకు తొలుత అమలులోకి తీసుకొచ్చారు. తర్వాత విద్యార్థులకు ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించారు. ఇదే విధానాన్ని అన్ని అనుబంధ గుర్తింపు కళాశాలలకు విస్తరించారు. ఆయా కళాశాలల్లో అధ్యాపకుల సమాచారాన్ని కంప్యూటరీకరించారు. వారి హాజరుశాతాన్ని ఎప్పటికప్పుడు వర్సిటీకి అనుసంధానం చేసే విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఫలితంగా జేఎన్‌టీయూహెచ్‌తో పాటు అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలల్లో అధ్యాపకులు సకాలంలో విధులకు హాజరవుతున్నారు. గతంతో పోల్చితే తరగతులు దాదాపు చాలాచోట్ల సక్రమంగా జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు సమయానికి తరగతులకు హాజరవుతున్నారు. ఛాయిస్‌బేస్డ్ క్రెడిట్‌సిస్టమ్(సీబీఎస్ఈ) విధానం అమలుతో డిటెన్షన్ తెరమీదకు వచ్చింది. ఏ తరగతులోనైనా కనీసం 50శాతం గ్రేడ్ పాయింట్లను విద్యార్థి సాధించకపోతే తర్వాతి ఏడాదిలోకి ప్రవేశించేది లేదు. దీంతో విద్యార్థులు చదువుపై దృష్టిపెడుతున్నారు. ప్రతి సెమిస్టర్‌లోను ఆయా గ్రేడ్‌పాయింట్లు ఎంతో కీలకంగా మారాయి. విద్యార్థి ఆ గ్రేడ్‌పాయింట్లును సాధించకపోతే ఏడాది వృథాకానుంది. ప్రతీ ఏడాదిలో గ్రేడ్‌పాయింట్లు ఎంతో ముఖ్యం. దీంతో జేఎన్‌టీయూహెచ్‌తోపాటు అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న పలు కళాశాలల్లో విద్యార్థులు సక్రమంగా హాజరుకావడం వర్సిటీకి మంచి పరిణామంగా మారింది. ఇది వర్సిటీకి న్యాక్‌లో మంచి గ్రేడ్ వచ్చేందుకు దోహదపడనుంది.

ఫీజు రీఎంబర్స్‌మెంటుకు ఇదే ముఖ్యం..

అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం విధిగా అమలుచేయాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. విద్యార్థులకు 75 శాతం హాజరు ఉంటేనే బోధనా రుసుం చెల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌లో అక్రమాలను తెరపడనుంది. విద్యార్థులు సక్రమంగా తరగతులకు రాకున్నా.. కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీఎంబర్స్‌మెంటు నిధులే లక్ష్యంగా హాజరును వేసేస్తున్నారనే ఆరోపణలు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విధానం విధిగా అమలు చేయాలని ఆదేశాలను ప్రభుత్వం జారీచేసింది. దీన్ని జేఎన్‌టీయూహెచ్.. పరిగణనలోకి తీసుకొంది. బయోమెట్రిక్ విధానాన్ని ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే అధ్యాపకులకు విధిగా అమలు చేస్తోంది.

ఉత్తీర్ణతకు కీలకంగా మారిన హాజరు..

'పదోతరగతి మాదిరిగా కాకుండా కళాశాల స్థాయికి వస్తే తరగతులకు విద్యార్థులు ఎప్పుడైనా వెళ్లచ్చు.. తరగతి గదులనుంచి ఎప్పుడైనా బయటకు వచ్చేయవచ్చు..' అనే విధానానికి జేఎన్‌టీయూహెచ్ తెరవేసింది. విద్యార్థులు సక్రమంగా తరగతులకు హాజరైతేనే నాణ్యమైన విద్య పొందగలరనే ఉద్దేశంతో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని వర్సిటీ అధికారులు అమలులోకి తీసుకొచ్చారు. ఇప్పటికే అధ్యాపకులకు అమలులోకి తెచ్చారు. విద్యార్థులకు అమలుచేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలని అన్ని కళాశాలలకు వర్సిటీ ఆదేశించింది. కొత్త విధానంతో సకాలంలో తరగతులు జరుగుతున్నాయి. విద్యార్థులు దాదాపు తరగతి గదుల్లో ఉంటున్నారు. 75శాతం హాజరు ఉంటేనే విద్యార్థులు ఇక నుంచి పరీక్షలు రాసేందుకు అర్హులు. ఏదైన అనారోగ్యపరమైన ఇబ్బందులు ఉంటే విద్యార్థికి మరో పదిశాతం మినహాయింపు ఇవ్వనున్నారు. అంటే 65శాతం హాజరు తప్పనిసరిగా అందరు విద్యార్థులకు ఉండాల్సిందే. లేదంటే పరీక్షలకు అనుమతించరు. ఈ విధానం అమలులోకి రావడంతో విద్యార్థులు తరగతి గదుల్లోనే ఉంటున్నారు. పెరిగిన హాజరు విధానం న్యాక్ గ్రేడ్‌కు కలిసొచ్చే అంశంకానుంది.



న్యాక్‌లో మంచి గ్రేడ్ సాధించడమే లక్ష్యం..

-ఎన్.యాదయ్య, రిజిస్ట్రార్, జేఎన్‌టీయూహెచ్

ఈనెల 17నుంచి న్యాక్ బృందం వర్సిటీలో పర్యటించనుంది. జేఎన్‌టీయూహెచ్‌కు మంచి గ్రేడ్ తేవడంపై అందరూ దృష్టి సారించాం. 2004లో న్యాక్ ఏ గ్రేడ్ వచ్చింది. 2008లో వర్సిటీ నాలుగుగా విడిపోయింది. నాటి నుంచి ఇప్పటివరకు జేఎన్‌టీయూహెచ్‌కు న్యాక్ గుర్తింపు లేదు. ఇదే తొలి గుర్తింపు కానుంది. యూజీసీ తదితర అన్ని నిధులకు న్యాక్ గుర్తింపు తప్పనిసరి. వర్సిటీ విద్యార్థులకు ఈ గుర్తింపు ఎంతగానో దోహదపడుతుంది. ఇవన్నీ దృష్టిలోపెట్టుకొని వర్సిటీకి మంచి గ్రేడ్ వచ్చేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే వర్సిటీలో విద్యార్థులకు ఎన్నో వసతులు కల్పించాం. ఆచార్యులు అందరూ కూడా మంచి గ్రేడ్ వచ్చేందుకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపే కళాఖండాల ప్రదర్శన

హైదరాబాద్: సాలార్ జంగ్ మ్యూజియంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన సందర్శకులకు స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని కల్పిస్తుంది. 1857 నుంచి 1947 వరకు భారత్ సాగించిన స్వాతంత్ర పోరాట ఘట్టాల కళాఖండాలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. భారత్ స్వాతంత్ర తొలి సంగ్రామ ఘట్టాలతో పాటు స్వాతంత్రమే నా జన్మహక్కు అంటూ.. ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు సాగించిన పోరాటాల ఘట్టాల చిత్రాలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. 1857లో సిపాయిల తిరుగుబాటు.. టిప్పు సుల్తాన్ సైనిక బలగాలు బ్రిటీష్ సైన్యంతో వీరోచితంగా పోరాటం సాగించిన చిత్రాలు.. మహాత్మాగాంధీ అహింసా మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని ఉద్ధృతంగా కొనసాగించిన తీరు.. ఝాన్సీ లక్ష్మిబాయి తదితర భారతీయ నారీమణులు సైతం వీరోచితంగా స్వాతంత్ర సంగ్రామం సాగించిన తీరును కళ్లకు కట్టే పలు చిత్రాలు ప్రదర్శనలో చోటు చేసుకున్నాయి. స్వాతంత్ర పోరాటాల ఘట్టాలను విశదీకరించే 80 కళాఖండాలు ప్రదర్శనలో ఉన్నాయి. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని రగిలించే ఈ ప్రత్యేక ప్రదర్శన ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని మ్యూజియం అధికారులు వివరించారు.

ప్రతిభ

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును

కరెంట్ అఫైర్స్

నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9


వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీలో)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్




స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

- గాంధీజీ



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు




నవ్వుల జల్లులు!

వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరిపేట



నింగీ నేలా కలిసేదెప్పుడు?

- కృష్ణవేణి, విశాఖపట్నం




ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET GO

బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది: 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11. Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగి ఉన్న పదం: INDEPENDENCE DAY చిలిపి ప్రశ్న: కలల్లో! ఏమిటిది: Get up and go

జాక్టో ఆవిర్భావం



అభివాదం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఉపాధ్యాయ సంఘాలు అన్నీ కలిసి ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో)గా ఏర్పడ్డాయి. సోమవారం ఎస్టీయూ భవన్‌లో సంయుక్తంగా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నాయి. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు కోసం సంయుక్తంగా ఉద్యమించాలని తీర్మానించాయి. సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్‌అలీ, ప్రధాన కార్యదర్శి హరికిషన్, టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య యాదవ్, మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్ జాకీర్ హుస్సేన్, తెలంగాణ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు సచ్చిదానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, తెలంగాణ పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక న్యాయం సాధించే వరకు ఉద్యమిస్తాం'

సంగారెడ్డి మున్సిపాలిటీ: సామాజిక న్యాయం సాధించే వరకు ఉద్యమిస్తామని టీ-మాస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతయ్య తెలిపారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఆవిర్భావ సదస్సు విజయవంతం అయిందన్నారు. జిల్లా కన్వీనర్ రాజయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకునే వరకు ఉద్యమిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న టీ-మాస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతయ్య

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర - చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్

సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ - విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్- అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో - ఫ్రోజెస్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు - తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ - జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ - తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వ్యేర్స్ స్పెషల్) - తిరంగ్ పన్నీర్ స్క్వ్యేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ - ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ - గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ - ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహులా, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

(ఎస్వీబీసీ) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

(భక్తి TV) **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

(జీ తెలుగు) **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

(స్టార్ మా) **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(జెమిని) **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

(HBO) **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూయల్డ్.

పొద్దుతిరుగుడులో తెగుళ్ల యాజమాన్యం

పొద్దుతిరుగుడు పంటను ఆశించే తెగుళ్లు, యాజమాన్య పద్ధతులను నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు తోట శ్రీనివాసరావు వివరించారు.

నెక్రోసిస్ తెగులు: ఈ తెగులు పంటను అన్ని కాలాల్లో ఏ దశలోనైన ఆశిస్తుంది. ఇది వైరస్ వల్ల వచ్చే తెగులు, తామరపురుగుల ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు ఆకుల మధ్య ఈనె దగ్గరగా ఉండే భాగం నల్లగా మారి, మాడిపోయి ఆకులు వంకరలు తిరిగి ఎండిపోతాయి. తెగులు ఆకు కాడకు, కాండానికి, పువ్వుకు వ్యాపించటం వలన ఆయా భాగాలు నల్లగా మాడి ఎండిపోతాయి. మొక్క సరిగా ఎదగక గిడసబారిపోతుంది. పుష్పం సరిగా విచ్చుకోక మెలి తిరుగుతుంది. పుష్పభాగం దెబ్బతిని విత్తన వృద్ధి జరుగదు. దిగుబడి తగ్గుతుంది.

యాజమాన్యం: వేసవి దుక్కులు చేయాలి. పంట చుట్టు నాలుగు సాళ్లు జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలు వేయాలి. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడోక్లోప్రిడ్‌తో విత్తనశుద్ధి చేసి, తొలిదశలో తామరపురుగు ఆశించకుండా నివారించవచ్చు. పొలంగట్ల మీద వయ్యారిభామ కలుపు మొక్కలను, పొలంలో తెగులు సోకిన పంట మొక్కలను పూత రాక ముందే పీకివేసి కాల్చివేయాలి. లీటరు నీటికి మెటాసిస్టాక్స్ 2 మి.లీ. లేదా 15 లీటర్ల నీటికి ఇమిడాక్లోప్రిడ్ 6 మి.లీ. కలిపి 15 రోజులకోసారి 3 లేదా 4 సార్లు పిచికారి చేయాలి.

ఆకుమచ్చ తెగులు: పొద్దుతిరుగుడు సాగు చేసిన 50-60 రోజుల వరకు ఈ తెగులు ఆశిస్తుంది. ముదురు గోదుమ, నల్లటి, గుండ్రని లేదా అండాకారపు మచ్చలు మొదట ఆకులపై ఏర్పడి తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మచ్చలు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఆకు అంతా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు లక్షణాలు ఆకుల పైనే కాకుండ పత్రవృత్తం, కాండం, పువ్వు వెనుక ఉండే ఆకుపచ్చని భాగాలపై ముదురుగోదుమ లేదా నలుపురంగు మచ్చల వలె కన్పిస్తాయి. తెగులు సోకిన పుష్పాలు కుళ్లిపోయే అవకాశం ఉంది. అందువల్ల గింజ నాణ్యత తగ్గి మొలకశాతం తగ్గుతుంది.



యాజమాన్యం: కిలో విత్తనానికి 2 గ్రా. ఇప్రోడైన్+కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై తొలిదశలో వ్యాధిని గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2 గ్రా. ఇప్రోడియన్+కార్బండిజమ్ లేదా 1 మి.లీ. ప్రొపికొనజోల్ కలిపి 15 వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి.

బూడిద తెగులు: ఆకుల పైన అడుగుభాగాన బూడిద లాంటి పొడితో కప్పబడిన చిన్న మచ్చలు ఏర్పడి క్రమేపి ఆకు అంతా బూడిద లాంటి పొడితో కప్పబడి ఉంటుంది. తెగులు తీవ్రత ఎక్కువైతే ఆకులు పసుపు రంగు లోకి మారి రాలిపోతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం పొడి లేదా 1 మి.లీ. డైనోక్యాప్ కలిపి పిచికారి చేయాలి.

తుప్పు తెగులు: చలికాలంలో ఈ తెగులు తీవ్రత అధికంగా ఉంటుంది. ఈ తెగులు మొదట కింది ఆకులపై చిన్న ఇటుక వర్ణపు పొక్కులుగా ఏర్పడి క్రమేపి పైఆకులకు, పుష్పం లోని పచ్చని భాగాలకు వ్యాపిస్తుంది. తెగులు తీవ్రత ఎక్కువైనప్పుడు వ్యాధి సోకిన భాగాలు తుప్పు వర్ణంలోకి మారి ఎండిపోతాయి.

యాజమాన్యం: థైరామ్ లేదా కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మ్యాంకోజెబ్ 3 గ్రా. లేదా 2 గ్రా. జైనెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తలకుళ్లు లేదా పువ్వుకుళ్లు: ఈ తెగులు ఎక్కువగా పూతదశలో వర్షాలు పడినప్పుడు ఆశిస్తుంది. తెగులు సోకిన పువ్వు కింది భాగం నీటిలో తడిసినట్లుండి తరువాత గోదుమరంగుకు మారుతుంది. ఈ భాగంపై దూదిపింజ లాంటి శిలీంధ్రం పెరుగుతుంది. ఇది పువ్వు అంతా వ్యాపించి పువ్వు కుళ్లిపోయి గింజలు నల్లటి పొడి ముద్దగా మారతాయి.

యాజమాన్యం: లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా.+ నీటిలో కరిగే గంధకం 3 గ్రా. కలిపి 10 రోజుల వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.

బూజుతెగులు: ఈ తెగులు సోకిన ఆకులు ఈనెల మధ్య పత్రహరితం కోల్పోయి లేత పసుపురంగు లోకి మారుతుంది. ఈనెలు ఉబ్బి ఆకులు కిందకు ముడుచుకొని ఉంటాయి. పుష్పాలు వంధత్వంగా మారి నిటారుగా ఉంటాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి గిడసబారుతాయి.

యాజమాన్యం: మెటలాక్సిల్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. పంటపై మెటలాక్సిల్ (8 శాతం) 2 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

-న్యూస్‌టుడే, దుగ్గొండి.

ఈ-పాస్ పరికరాలొచ్చాయ్!

- డీలర్లకు యంత్రాల పంపిణీ
- వచ్చే నెల నుంచి వీటిద్వారానే సరకులు
- ఇకపై అక్రమాలకు చెక్


ఈ-పాస్ యంత్రాలను డీలర్లకు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ఎప్పుడెప్పుడా... అంటూ ఊరిస్తున్న ఎలక్ట్రానిక్ పాయింట్ అఫ్ సేల్(ఈ-పాస్) విధానం రానే వచ్చింది. కార్డుదారులు వేలిముద్ర పెడితే గానీ సెప్టెంబర్ నుంచి సరకులు ఇవ్వరిక. చౌకధరల దుకాణాలను గాడిన పెట్టడంతోపాటు అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఈ-పాస్ విధానంపై కొన్ని నెలలుగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేయగా వందల కోట్ల ప్రజాధనం ఆదా అయింది. ఈ క్రమంలో రాష్టమంతా ఈ-పాస్ విధానం అమలు చేయాలని నిర్ణయించగా సాంకేతిక కారణాలు, పర్యవేక్షణ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టగా ఈ మార్గం సుగమమైంది. ఎట్టి పరిస్థితుల్లోనూ సెప్టెంబర్ నుంచి ఈ-పాస్ పరికరం ద్వారానే సరకులు పంపిణీ చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జల్లా వ్యాప్తంగా డీలర్లందరికీ ఈ-పాస్ పరికరాలను అందజేయడంతోపాటు వాటి పనితీరు, వినియోగించాల్సిన పద్ధతిని పౌరసరఫరాల శాఖ అధికారులు వివరించారు. అక్రమాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేపడుతన్నా ఈ-పాస్ పరికరాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



న్యూస్‌టుడే, మనూరు

సంగారెడ్డి జిల్లాలోని 26 మండలాలోని 459 గ్రామ పంచాయతీల పరిధిలోని మొత్తం 845 రేషన్ దుకాణనాలున్నాయి. వాటిలో ఆహార భద్రత కార్డులు 3,61,193, అంత్యోదయ కార్డులు 27 వేలు, అన్నపూర్ణ కార్డులు 120, మొత్తం 3,88,313 కార్డులు ఉన్నాయి. వాటి ద్వారా పేదలకు రాయితీపై సరకులను అందిస్తున్నారు. 845 రేషన్ దుకాణాల్లో ఈనెల 14 నాటికి 726 రేషన్ డీలర్లకు ఈ-పాస్ యంత్రాల పంపిణీ పూర్తయింది. మిగిలిన పుల్కల్, కొండపూర్ మండలాలకు పంపిణనీ చేయనున్నారు. ఈ-పాష్ యంత్రాలు పొందిన డీలర్లందరికి మండలాల్లో తహసీల్దార్‌లు, గోదాం ఇన్‌ఛార్జులు వాటి ఉపయోగంపై అవగాహన కల్పించారు.

పంపిణీ విధానం తీరిది...

ఈ-పాస్ యంత్రాల్లో డిస్‌ప్లే, స్కానర్, కీప్యాడ్‌లను తూనికల యంత్రాలకు అనుసంధానం చేసి లబ్ధిదారులు, రేషన్ డీలర్ల వేలి ముద్రలను సేకరించి నిక్షిప్తం చేశారు. లబ్ధిదారుడికి ఎంత పరిమాణంలో సరకులు పంపిణీ చేస్తున్నది వివరాలతో కూడిన ప్రింట్‌తో పాటు సరకలు అందజేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో జరుగుతుంది. ఇప్పటికే ఆధార్ అనుసంధానం చేపట్టిన పౌరసరఫరాల శాఖ ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సేకరించింది. కార్డుదారుల చరవాణి నంబర్లను కూడా సేకరించింది. ఆధార్ కార్డులుంటేనే కార్డులు మంజూరు చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో ఒయాసిస్ అనే ఏజెన్సీ సదరు కార్డుదారుల వివరాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌కు అనుసంధానించింది. దాంతోనే తీసుకున్న సరకుల వివరాలు ఎంత పరిమాణమన్నది రసీదు రూపంలో వస్తుంది. ఈ వివరాలు పౌరసరఫరాల ప్రధాన కార్యాలయంలో ఉన్న సర్వర్‌లో ఎప్పటికప్పుడు నమోదవుతాయి. ఒకవేళ సరకులు మిగిలిపోతే వెంటనే తెలిసిపోతుంది.

కార్డుదారులు వెళితేనే సరకులు

కార్డుదారు లేదా కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల వేలిముద్ర పెట్టి సరకులు తీసుకోవాలి. ఒకవేళ సరిపోకుంటే సరకులు ఇవ్వరు. దీని వల్ల రేషన్ డీలర్ల అక్రమాలు అరికట్టడంతో పాటు బోగస్ లబ్ధిదారులను ఇట్టే గుర్తించవచ్చు. ఈ-పాస్ విధానం అమలుతో అర్హులు మాత్రమే లబ్ధిపొందే అవకాశం ఉంటుంది.


ఈ పద్ధతి కనుమరుగవనుంది

బోగస్ కార్డులతో సరకులు పక్కదారి పట్టకుండా సులువుగా అరికట్టవచ్చు.

బినామీల ఆటలు సాగవు

నూతన విధానంలో కార్డుదారుల వేలిముద్రే కాకుండా రేషన్ డీలర్‌ది తప్పనిసరి చేసింది. ప్రభుత్వం, అనారోగ్యం, ఇతరత్రా కారణాల వల్ల దుకాణ నిర్వాహకుడి కుటుంబీకులకు అవకాశమిచ్చారు. ఈ నేపథ్యంలో డీలర్‌తో పాటు అతని భార్య, కూతురు, కుమారుడు, ఇలా నలుగురి వరకు వేలిమద్రలను సేకరించారు. వారు తప్ప వేరే ఎవరూ సరకులను పంపిణీ చేయరాదు. జిల్లాలో 89 వరకు బినామి డీలర్లుంటారని అంచనా. అసలైన డీలర్లు మరణించడం, పలువురు నిర్వహణ సామర్థ్యం లేక ఇతరులకు అప్పగించడం వంటి ఘటనలున్నాయి. ఇక వేలి ముద్ర తెరపైకి రావడంతో బినామీ డీలర్లు ఎంతమంది ఉన్నారనేది స్పష్టం కానుంది. ఇదిలా ఉంటే బినామి లబ్ధిదారుల పేరుతో డీలర్లు రేషన్ సరకులను అక్రమంగా తరలించే అవకాశముండదు.

ఆలస్యంగా తెరిస్తే అంతే

నూతన విధానం ద్వారా కార్డుదారులకు ఎదురుచూపులుండవిక. ప్రతి రేషన్ డీలర్ సమయానికి అనుగుణంగా నడుచుకోవాల్సిందే. నిర్దేశిత సమయంలో రేషన్ దుకాణాన్ని తెరచి సరకులను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ పాత పద్ధతిని అనుసరిస్తే వేటు పడటం ఖాయం. రేషన్ దుకాణంలో ఏర్పాటు చేసే ప్రత్యేక సాఫ్ట్‌వేర్ జిల్లా కార్యాలయంతోపాటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు అనుసంధానిస్తారు. డీలర్ అలస్యంగా రేషన్ దుకాణం తెరిచినా, సరకులు పంపిణీ చేయకపోయినా తెలిసిపోతుంది. దీంతోపాటు మండల స్థాయి నిల్వ కేంద్రాల నుంచి రేషన్ దుకాణాలకు సకాలంలో సరకులు చేరుతున్నాయా, తూకం మేర సరఫరా అవుతుందా, అన్నది సదరు పరికరం ద్వారా తెలుసుకోనున్నారు. వాహనాలకు జీపీఆర్ఎస్ విధానం అమలు చేయనున్నారు.

అక్రమాలుండవిక: సంగ్‌శెట్టి, దోసపల్లి



ఈ-పాస్ విధానంతో వల్ల సరకుల అక్రమ రవాణా తగ్గుతుంది. ఉంది. డీలర్లు అక్రమాలు పాల్పడటానికి అవకాశం లేకుండా పోతుంది. చాలా మంది డీలర్లు కార్డుకు ఒక కిలో పట్టుకునే వారు. ఈ యంత్రాలతో పంపిణీ చేయడం వల్ల కిలో బియ్యం పట్టుకోవడానికి వీలుకాదు. అక్రమాలకు తావులేకుండా ఉంటుంది.

తొమ్మిది సరకులు ఇస్తే బాగుండు: ఇస్మాయిల్, కరస్‌గుత్తి



ఈ-పాస్ విధానంతో నిత్యావసర సరకులు తొమ్మిది ఇవ్వాలి. గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా పంపిణీ చేయాలి. బయట కొనలేకపోతున్నాం. నాసిరకం సరకలు ఇస్తున్నారు. పేద ప్రజలకు అవసరమైన సరకులన్ని ఈ-పాస్ యంత్రం ద్వారానే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోండి.

ఎవరి సరకులు వారికే: జీతేందర్‌రెడ్డి, డీఎస్‌వో, సంగారెడ్డి

ఈ-పాస్ యంత్రాలతో ఎవరి సరకులు వారు మాత్రమే తీసుకోవడానికి వీలుంటుంది. అక్రమాలకు పాల్పడకుండా ఈ-పాస్ యంత్రాలు ఉపయోగపడుతాయి. ఇప్పటికీ జిల్లాలో 726 ఈ-పాస్ యంత్రాలను పంపిణీ చేశాం. మిగతావి ఇస్తాం. అర్హులకే బియ్యం పంపిణీ చేస్తాం. బియ్యం తీసుకెళ్లాలంటే కార్డుదారుల్లో ఒకరు తప్పనిసరిగా వేలిముద్ర వేయాలి. అప్పుడే బియ్యం పంపిణీ చేస్తారు.

అమ్మ శ్రమ తగ్గించడంలోనే...

అసలైన ఆనందం!



పాఠశాలకు సెలవు దొరికితే చాలు చిన్నారులు తమతోటి స్నేహితులతో కలిసి ఆటల్లో మునిగితేలుతుంటారు. నేటి తరం బాలలైతే కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్లతోనే కాలం గడిపేస్తుంటారు. సంగారెడ్డి మండలం పోతిరెడ్డిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న చరణ్ మాత్రం ఇందుకు భిన్నంగా తన తల్లి పడుతున్న శ్రమను తగ్గించేందుకు తనవంతుగా చిట్టి చేతులతో సాయమందిస్తున్నాడు. నారాయణఖేడ్ మండలం ర్యాలమడుగుకు చెందిన లక్ష్మి కుటుంబం ఉపాధి నిమిత్తం సంగారెడ్డికి వలస వచ్చింది. ఎప్పటిలాగే సంగారెడ్డి కూడలికి సమీపంలోని భవన నిర్మాణ పనులకు లక్ష్మి వచ్చారు. ఇటుకలను కింది నుంచి పైకి తీసుకెళ్లే బాధ్యతను మేస్త్రీ ఆమెకు అప్పగించారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలకు సెలవు ప్రకటించడంతో తల్లి పనిచేసే వద్దకు వచ్చిన చరణ్.. ఆమె శ్రమను తగ్గించేందుకు ఆరాటపడుతూ కనిపించాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తట్టలో ఇటుకలను పేర్చుతూ... తల్లి రాగానే ఆమెకు వాటిని ఎత్తుతూ కనిపించాడు.

–ఈనాడు, సంగారెడ్డి

గొల్లకురుమలకు ఇంటికో ఆవు

శాసనమండలి అధ్యక్షుడు స్వామిగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న స్వామిగౌడ్

జహీరాబాద్: పశు సంతతిని పెంపొందించడంతోపాటు, వాటిని సంరక్షించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని, ఇందులో భాగంగానే త్వరలో గొల్లకరుమలకు ఇంటికో ఆవును అందించే కార్యక్రమం చేపట్టనుందని శాసనమండలి అధ్యక్షుడు స్వామిగౌడ్ పేర్కొన్నారు. జహీరాబాద్‌లో సోమవారం గొల్లకురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉట్టికొట్టి పలువురిని ఉత్సాహపరిచారు. అనంతరం గంజ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలు, పెరుగు లభిస్తున్నాయంటే కురుమయాదవులు పాడిపశువులను పోషిస్తుండటం వల్లనేనన్నారు. అందుకే వారిని ఆదుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్ సైతం ఉట్టికొట్టాక సభలో మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంతం మతసామరస్యానికి ప్రతీకగా చెప్పవచ్చునన్నారు. కల్యాణ మంటప నిర్మాణం, శివారులో రెండెకరాల స్థలం కేటాయింపుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కురుమయాదవ సంఘం ప్రతినిధులు కోరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సీడీసీ అధ్యక్షుడు ఉమాకాంత్‌పాటిల్, తెరాస జిల్లా అధ్యక్షుడు మురళీయాదవ్, ఎంపీపీ చిరంజీవిప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కిషన్‌పవార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచనలో ఖేడ్ విద్యార్థికి ప్రథమ స్థానం


సాయి చరణ్

నారాయణఖేడ్ రూరల్: జిల్లాస్థాయిలో నిర్వహించిన స్వచ్ఛభారత్ వ్యాసరచన పోటీల్లో ఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిచరణ్ ప్రథమ స్థానం లభించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశోక్‌గౌడ్ సోమవారం తెలిపారు. విద్యార్థి సాయిచరణ్ ఆంగ్ల మాధ్యమంలో పదోతరగతి చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సంగారెడ్డిలో జరిగే కార్యక్రమంలో విద్యార్థి అవార్డును అందుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఈనాడు సిద్దిపేట

మంగళవారం 15 ఆగస్టు 2017 16 పేజీలు



ఆబాల గోపాలం

జిల్లా వ్యాప్తంగా సోమవారం కృష్ణాష్టమి సందడి నెలకొంది. పలు ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. గోపాలుడు గోపికలుగా చిన్నారులు మురిపించారు.

జిల్లాల నుంచి దూరప్రాంతాలకు బస్సులు

హుస్నాబాద్‌లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి


హుస్నాబాద్-హైదరాబాద్ మధ్య సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి హరీశ్‌రావు తదితరులు

హుస్నాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దూరప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో రవాణా శాఖ కార్యాలయం, ఆర్టీసీ బస్‌స్టేషన్ ఆధునికీకరణ పనులతోపాటు హుస్నాబాద్-హైదరాబాద్ మధ్య సూపర్‌లగ్జరీ బస్సు సర్వీసును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ముంబయితోపాటు ఇతర దూర ప్రాంతాలకు బస్సులు నడుపుతామన్నారు. రాష్ట్రంలో బస్సు సౌకర్యం లేని 1400 గ్రామాలు ఉన్నాయని, రవాణా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు అవసరమైన ఎక్స్‌ప్రెస్, మినీ బస్సులను కేటాయిస్తామన్నారు. ప్రతి జిల్లాలో ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.


సిద్దిపేట పాత బస్‌స్టేషన్‌ను మల్టీప్లెక్స్‌గా ప్రతిపాదించాం

అత్యాధునిక సౌకర్యాలతో హుస్నాబాద్ బస్టాండ్‌ను తీర్చిదిద్దాలని మంత్రి హరీశ్‌రావు కోరారు. సిద్దిపేట పాత బస్‌స్టేషన్‌ను మల్టీప్లెక్స్‌గా అభివృద్ధి పరచడానికి ప్రతిపాదించామన్నారు. చేర్యాల బస్‌స్టేషన్ ..మిగతా 7లో

దేశహితమే.. అభిమతం


సిద్దిపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో యువతను పలకరించగా అనునిత్యం దేశభక్తిని చాటుతామని సగర్వంగా చెప్పేశారు. సాంఘిక దురాచారాల మీద పోరు జరపాల్సిందేనని తేల్చి చెప్పారు. సర్వే రూపంలో మొత్తం 200 మందికి ఐదు ప్రశ్నలు వేయగా వారి సమాధానాలిలా..

1) ఉన్నత సమాజాన్ని నిర్మించాలంటే..?




ఎ) పేదరికం పోవాలి
బి) అవినీతి దూరమవ్వాలి
సి). అభివృద్ధి దరిచేరాలి

2). యువత ప్రాతినిధ్యం పెరిగితే రాజకీయాల్లో మార్పు వస్తుందా..?




3) యువతను వేధిస్తున్న ప్రధాన సమస్య..?




సి) నేరాల్లో భాగస్వామ్యం-23

4) మీ దృష్టిలో గ్రామాల ప్రగతికి ప్రధాన అడ్డంకి..?

సి). చిత్తశుద్ధి కొరవడటం-36



5). నేటి రోజున దేశభక్తిని ఎలా చాటుతారు..?



బి). సేవా కార్యక్రమం చేస్తూ.. 27
సి). అంతర్జాలంలో అభినందనలు తెలుపుతూ.. 46



తరం..మనం మారాలి..!

● సామాజిక బాధ్యతే ఆయుధం ● సవాళ్లను అధిగమిస్తేనే ఫలాలు

(సిద్దిపేట)

మాతృభూమి సేవలో 'మేముసైతం' అంటోంది జిల్లా యువత. చదువు, కొలువులు లక్ష్యమేదైనా సామాజిక బాధ్యతను మరవనంటోంది. వ్యక్తి ప్రయోజనంతోపాటు సామాజిక దృక్కోణాన్ని చూడాల్సిన తరుణమిదేనని ఎలుగెత్తుతోంది. మహోన్నతమైన విలువల సౌధాలపై నిర్మితమైన ప్రజాస్వామ్యంలో తమ బాధ్యత, భాగస్వామ్యాన్ని చూపుతామంటోంది. స్వాతంత్ర్య ఫలాలు అందుకుని ఏడు పదుల వసంతంలోకి అడుగిడినా.. పలు సమస్యలు వేధిస్తున్నాయని యువత వాపోతోంది. నేటి జెండా పండుగే వేదికగా ఈ తీరు మారాలి. స్వాతంత్ర్యఫలాలు ఫలాలు పదిలమవ్వాలంటే.. పరిఢవిల్లాలంటే మనమంతా మారాల్సిందే. మనలో మార్పును ఆహ్వానిద్దాం..బంగారు భవితకు బాటవేద్దాం.

పచ్చదనం పరిఢవిల్లేలా.. జాతీయ అటవీ విధానం ప్రకారం ..మిగతా 7లో

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు

సిద్దిపేట, సిద్దిపేట టౌన్: స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల ఉద్యోగులు మంగళవారం ప్రశంసాపత్రాలు అందుకోనున్నారు. సిద్దిపేటలో పాలనాధికారి వెంకటరామరెడ్డి ఈ జాబితాను సోమవారం రాత్రి వెల్లడించారు. స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం జరిగే వేడుకల్లో వీరు ప్రశంసాపత్రాలు స్వీకరించనున్నారు. వారి వివరాలు ఇలా..

పోలీసు శాఖ..: జి.నర్సింహారెడ్డి (ఏసీపీ, సిద్దిపేట), సైదులు (సీఐ, సిద్దిపేట రూరల్), ఆంజనేయులు (సీఐ, సిద్దిపేట టూ టౌన్), సతీశ్ (సీఐ, గజ్వేల్), నిరంజన్ (సీఐ, దుబ్బాక), సుభాష్ గౌడ్(ఎస్సై, దుబ్బాక), రాజులు (ఎస్సైపి, సీఎస్‌బీ), శ్రీశైలం (ఎస్సై, ములుగు), కె.కిషన్‌రావు (రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్, పరేడ్ కమాండర్), ఎండీ బషిరుద్దీన్ (ఏఆర్ ఎస్సై).

వ్యవసాయ శాఖ..: పరశురాం (ఏవో, సిద్దిపేట), ప్రవీణ (ఏవో, ములుగు).

మార్కెటింగ్ శాఖ..: వెంకటయ్య (కార్యదర్శి, హుస్నాబాద్).

ఉద్యానవన శాఖ..: సూరయ్య (సీనియర్ అసిస్టెంట్), అయాజ్ హఫీజ్ (సాంకేతిక అధికారి).

పశుసంవర్ధక శాఖ..: చతుర్వేది (వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పాలమాకుల), ప్రగతి (వీఏఎస్, కొండపాక).

ఉపాధి హామీ..: సుధాకర్ (ఇంజినీరింగ్ కన్సల్టెంట్, కొండపాక), అమర్ (చింతమడక-సిద్దిపేట గ్రామీణ మండలం).

పంచాయతీరాజ్..: చిన్నకోడూరు మండలం గుర్రాలగొంది సర్పంచి ఆంజనేయులు, చక్రపాణి-కార్యదర్శి. కోహెడ మండలం గుండారెడ్డిపల్లి సర్పంచి కనకయ్య, కార్యదర్శి రమేశ్. వెంకటమ్మ (స్వీపర్, చేర్యాల జీపీ).

గ్రామీణాభివృద్ధి శాఖ..: ఎ.సుధాకర్ (ఏపీఎం, బెజ్జంకి), మల్లేశం (సీసీ, నంగునూరు), ఎం.రాజు (డీపీఎం).

జిల్లా అధికారులు..: సీహెచ్ వేణుమాధవరెడ్డి (జిల్లా ఆడిట్ అధికారి), ఇ.శ్రీనాథ్ (సహాయ పే-అకౌంట్స్ అధికారి), విజయ భాస్కర్‌రెడ్డి (ఎక్సైజ్ సూపరింటెండెంట్), రవి (చేనేత, జౌళి శాఖ అధికారి), డా.కె.ప్రభాకర్ (డ్రగ్ ఇన్‌స్పెక్టర్), శ్రవణ్ (అగ్నిమాపక శాఖ అధికారి).

గ్రామైక్య సంఘాలు..: మండల సమాఖ్య (ములుగు), ఇర్కోడు గ్రామైక్య సంఘం (సిద్దిపేట).

బ్యాంకులు..: కె.శ్రీనివాస్‌రెడ్డి (మేనేజర్, ఏపీజీవీబీ-కుకునూరుపల్లి), శ్రీనివాసులు (మేనేజర్, ఎస్‌బీఐ ఏడీపీ-చేర్యాల).

విద్యా శాఖ..: షమీ ఉర్ రెహమాన్ (సీనియర్ అసిస్టెంట్, విద్యాధికారి కార్యాలయం), శశివర్ధన్‌రెడ్డి (జూ.అసిస్టెంట్, విద్యాధికారి కార్యాలయం).

ఇంటర్ విద్య..: రామచంద్రారెడ్డి (ప్రభుత్వ బాలికల కళాశాల, హుస్నాబాద్), సంపత్‌కుమార్ (భౌతిక శాస్త్ర అధ్యాపకుడు, గజ్వేల్).

డిగ్రీ విద్య..: ఎ.శ్రీనివాస్‌రెడ్డి (ప్రిన్సిపల్, జీడీసీ-సిద్దిపేట), ఎం.భవాని (ప్రిన్సిపల్, మహిళా డిగ్రీ కళాశాల-సిద్దిపేట), డా. పి.బాల భాస్కర్ (ప్రిన్సిపల్, జీడీసీ-చేర్యాల), జి.రాజు (ప్రిన్సిపల్, జీడీసీ-దుబ్బాక), కల్పన (ప్రిన్సిపల్, జీడీసీ-హుస్నాబాద్).

ముఖ్య ప్రణాళిక విభాగం..: శేఖర్ (ఉప గణాంకాధికారి, సీపీవో-సిద్దిపేట), ఈశ్వరయ్య (సీనియర్ అసిస్టెంట్-సీపీవో).

పౌర సరఫరాలు..: మల్లేశం (జూ.అసిస్టెంట్, ఎంఎల్ఎస్ పాయింట్-దౌల్తాబాద్).

సహకార శాఖ..: అమృతసేనారెడ్డి (సీనియర్ ఇన్‌స్పెక్టర్).

డెయిరీ డెవలప్‌మెంట్..: బి.శ్రీనివాస్ (డిప్యూటీ డైరెక్టర్, సిద్దిపేట).

వైద్యారోగ్య శాఖ..: దుర్గాప్రసాద్ (కార్యక్రమ అధికారి, డీఎంహెచ్‌వో కార్యాలయం), డా. సౌమ్య కస్తూరి (వైద్యాధికారి, హుస్నాబాద్), స్వప్న (రెండో ఏఎన్ఎం, తీగుల్).

అటవీ శాఖ..: కలీమొద్దీన్ (అటవీ బీట్ అధికారి, క్షీరాసాగర్), వేణుగోపాల్ (డిప్యూటీ రేంజ్ అధికారి, వర్గల్).

పౌరసంబంధాల శాఖ...: వి.గోపాల్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), వి.మహేశ్ (సాంకేతిక నిపుణుడు).

నీటి పారుదల శాఖ..: భూపతి, కె.విక్రంరెడ్డి (సీనియర్ అసిస్టెంట్‌లు, జిల్లా కార్యాలయం)

ఇరిగేషన్-క్యాడ్ విభాగం..: నరోత్తంరెడ్డి (డీఈఈ, కాళేశ్వర ప్రాజెక్టు), రణధీర్‌రెడ్డి (ఏఈఈ, కాళేశ్వరం ప్రాజెక్టు).

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్..: సౌమ్య (ఏఈ), సతీశ్ (ఏఈ).

రహదారులు-భవనాల శాఖ..: శ్రీనివాస్ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్).

టీఎస్ఈడబ్ల్యూఐడీసీ శాఖ..: శ్రీనివాస్‌రెడ్డి (డిప్యూటీ ఈఈ), సంజీవ్ (ఏఈ).

మైన్స్‌జియాలజీ..: జ్యోతి (రాయల్టీ ఇన్‌స్పెక్టర్), శంకరయ్య (అటెండర్).

పురపాలక శాఖ..: బి.లక్ష్మణ్ (డీఈ), జి.వెంకటనారాయణ (ఆర్‌వో), జె.రవి (పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్).

సర్వే-ల్యాండ్ రికార్డులు..: చంద్రమోహన్ (సర్వేయర్, వర్గల్), రత్నాకర్ (సర్వేయర్, దుబ్బాక), రవీందర్‌రెడ్డి (సర్వేయర్, జగదేవపూర్).

ట్రాన్స్‌కో..: రామేశ్వర్‌రావు (ఈఈ, సిద్దిపేట).

ఖజానా శాఖ..: కిషన్ (ఎస్టీవో, సిద్దిపేట), లింగం (సీనియర్ అకౌంటెంట్).

బీసీ సంక్షేమ శాఖ..: జ్యోతి (వార్డెన్, గజ్వేల్), తిరుపతి (వార్డెన్, తడ్కపల్లి).

మైనారిటీ సంక్షేమ శాఖ..: అబ్దుల్‌మోయిజ్ (జూ.అసిస్టెంట్, జిల్లా కార్యాలయం).

గిరిజన సంక్షేమ శాఖ..: విజయరాంరెడ్డి (ప్రిన్సిపల్, టీటీడబ్ల్యూఆర్ఎస్-హుస్నాబాద్).

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ..: సంతోషిభాయి (సీడీపీవో, చేర్యాల), చంద్రకళ (బాలసదనం, సిద్దిపేట).

టీఎస్ఎస్‌పీడీసీఎల్..: బి.నరేందర్ (లైన్‌మన్, కొండపాక), వెంకటయ్య (లైన్‌మన్-సిద్దిపేట రూరల్), కనకయ్య (సబ్ ఇంజినీర్- సిద్దిపేట రూరల్).

రెవెన్యూ శాఖ..: కలెక్టరేట్ నుంచి ఐ.శ్రీనివాస్ (సూపరింటెండెంట్), హరీశ్ బాబు (సీనియర్ అసిస్టెంట్), నర్సింలు (కంప్యూటర్ ఆపరేటర్). పద్మాకర్ (నాయబ్ తహసీల్దార్, సిద్దిపేట అర్బన్), రాజేశం (ఆర్ఐ, సిద్దిపేట అర్బన్), సందీప్ (జూ.అసిస్టెంట్, ఆర్డీవో కార్యాలయం), లింగం (వీఆర్వో, సిద్దిపేట అర్బన్), ఎం.నరేశ్ (వీఆర్వో, చిన్నకోడూరు), యాదగిరి (ఆఫీస్ సబార్డినేట్, నంగునూరు తహసీల్ కార్యాలయం), రత్నాకర్‌రెడ్డి (ఆర్ఐ, హుస్నాబాద్), కె.రజిత (వీఆర్వో, బస్వాపూర్-కోహెడ), హాజీమొలాంగ్ (ఛైర్మన్, హుస్నాబాద్ తహసీల్ కార్యాలయం), అన్వర్ మహ్మద్ (డీఏవో, ఆర్డీవో కార్యాలయం-గజ్వేల్), పి.శ్రీనివాస్‌రెడ్డి (తహసీల్దార్, వర్గల్), రవీందర్‌రెడ్డి (నాయబ్ తహసీల్దార్, వర్గల్), కె.రామేశ్వర్ (నాయబ్ తహసీల్దార్, ములుగు), బాలరెడ్డి (ఆఫీస్ సబార్డినేట్, గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం).

ఈ-పోస్ అమలులో ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి

జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు

సిద్దిపేట, న్యూస్‌టుడే: ఈ-పోస్ విధానం అమలులో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. సిద్దిపేటలోని పలు రేషన్ దుకాణాలను మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సుతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారదర్శకంగా సరకులు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానం అమల్లోకి తెచ్చిందన్నారు. డీలర్లు, కార్డుదారులు సహకరించాలన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

మాసాయిపేట, వెల్దుర్తి: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వ్యక్తి జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరి వేసుకుని మృతిచెందిన సంఘటన మండలంలోని మాసాయిపేటలో జరిగింది. చేగుంట ఎస్సై సత్యనారాయణ, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం... మాసాయిపేట గ్రామానికి చెందిన నాయిని పరశురాంగౌడ్(46) శనివారం సాయంత్రం నుంచి కనిపించడం లేదు. కుటుంబ సభ్యులు ఎంతవెతికిన జాడ తెలియలేదు. సోమవారం ఉదయం మాసాయిపేట వద్ద 44వ జాతీయ రహదారి పక్కన చెట్ల పొదల వద్ద పరశురాంగౌడ్ ద్విచక్రవాహనం కనిపించడంతో పొదల్లోకి వెళ్లి చూడగా ఉరి వేసుకుని చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. పరశురాంగౌడ్ గ్రామంలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవించేవాడు. నాలుగేళ్ల క్రితం అప్పులు చేసి కూతురు పెళ్లి చేశారు. ఇటీవల అప్పులు చేసి కొడుకు నవీన్‌గౌడ్‌ను సౌదిఅరేబియాకు పంపించగా అతను అక్కడ ఉద్యోగం లభించక కొన్ని రోజులకే తిరిగి వచ్చాడు. దీంతో కొన్నిరోజులుగా పరశురాం దిగులుగా ఉండేవాడని, అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేసేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. కొడుకు ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

కిష్టాపూర్‌లో విద్యార్థి...

కొల్చారం: విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని తండ్రి సత్యనారాయణ, కొల్చారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపూర్ గ్రామానికి చెందిన పసుల శేఖర్(20) మెదక్‌లో డిగ్రీచివరి సంవత్సరం చదువుతున్నారు. అతడి నానమ్మ గత నెల మృతిచెందింది. సత్యనారాయణ, అతని భార్య, చిన్న కుమారుడు నిద్ర చేయడానికి ఆదివారం మెదక్ మండలం మక్తభూపతిపూర్ వెళ్లారు. ఇంటికి కాపలాగా పెద్ద కుమారుడు శేఖర్‌ను ఉంచారు. సోమవారం ఉదయం శేఖర్ ఉరేసుకుని మృతిచెందినట్లు గుర్తించిన చుట్టుపక్కలవారు ఫోన్‌లో తల్లిదండ్రులకు సమాచారం అందించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


రైతు ఆత్మహత్యా యత్నం

కాసులాబాద్(మిరుదొడ్డి): పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మిరుదొడ్డి మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... మిరుదొడ్డి గ్రామానికి చెందిన విజయేందర్‌రెడ్డి, కాసులాబాద్ గ్రామానికి చెందిన ఆశయ్య మధ్య రెండేళ్లుగా భూ సమస్యపై కోర్టులో కేసు నడుస్తోంది. ఇటీవల సిద్దిపేట కోర్టు విజయేందర్‌రెడ్డికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. సోమవారం భూమిలో విజయేందర్‌రెడ్డి హద్దులు ఏర్పాటు చేసుకుంటుండగా ఆశయ్య తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వివాహిత...

సిద్దిపేట టౌన్: పట్టణానికి చెందిన ఓ వివాహిత ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన మహేశ్వరి (28) సత్యం దంపతులు. వారికి ఎనిమిదేళ్ల కిందట వివాహమైంది. వివాహిత సోమవారం ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలైన ఆమెను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

విలీన నిర్ణయం తగదు: వీఆర్వో సంఘం



మాట్లాడుతున్న వీఆర్వో సంఘం ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: రెవెన్యూ శాఖలో అత్యంత కీలకంగా విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ, వీఆర్వోలను వ్యవసాయ, పంచాయతీరాజ్ శాఖలో విలీనం చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రవీందర్ అన్నారు. సిద్దిపేటలో సోమవారం నిర్వహించిన సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, గౌరవ అధ్యక్షుడు కనకయ్య, బాలరాజ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నిర్ణయం అమలైతే భవిష్యత్తులో రెవెన్యూ రికార్డులు భద్రత కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గత ప్రభుత్వాలు పంచాయతీరాజ్‌లో విలీనం చేయడంతో రెవెన్యూ రికార్డులు తప్పుల తడకగా మారాయన్నారు. వాటికి సంబంధించిన సవరణలు ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. వీఆర్వో, వీఆర్ఏలు కొన్ని రోజులుగా తయారు చేసిన ప్యూరిఫికేషన్ రికార్డులను ఆన్‌లైన్ చేయకుండా అడ్డగోలుగా బాధ్యతలు మోపడం తగదన్నారు. అహర్నిశలు ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తున్న వీఆర్వో వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. ప్రతినిధులు లింగం యాదయ్య, నరేశ్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పురస్కారానికి ఎంపికపై హర్షం

సిద్దిపేట టౌన్: హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు, సిద్దిపేటకు చెందిన ఏవీ బాలేశం పురస్కారానికి ఎంపికవడంపై శుభప్రద బోధకులు మొలంకల శ్రీనివాస్, వర్కోలు లక్ష్మయ్య హర్షం ప్రకటించారు. సిద్దిపేటలో సోమవారం వారు మాట్లాడుతూ.. హిందూ ధర్మ రక్షణ, శుభప్రదం తదితర కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసి ఉత్తమ సేవలు అందించిన బాలేశంకు మంగళవారం తిరుపతిలో పురస్కారం అందజేసి సత్కరించనున్నారన్నారు.

యువభారత్ జిల్లా అధ్యక్షుడి నియామకం

సిద్దిపేట టౌన్: భారత్ స్వాభిమాన్ ట్రస్టు యువభారత్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా సింగోజి మురళీకృష్ణ నియమితులు అయ్యారు. ఈ మేరకు ట్రస్టు జిల్లా అధ్యక్షుడు రంగాచారి ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు.

20న 'చలో శంషాబాద్'



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న టీసీపీఎస్ఈఏ నాయకులు

సిద్దిపేట అర్బన్: కాంట్రిబ్యూటరీ పింఛను రద్దుచేసే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పింఛను పథకం ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) అధ్యక్షుడు భాస్కర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సోమవారం పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న నిర్వహించ తలపెట్టిన చలో శంషాబాద్ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. నూతన పింఛనును రద్దు చేసి పాత పింఛను కొనసాగించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు ఉమ్మడి పోరాటాల ఫలితంగానే కుటుంబ పింఛను సౌకర్యం సాధించుకోగలిగారని తెలంగాణలోనూ సమష్టిగా పోరాడి పాత ఫించను సౌకర్యాన్ని పునరుద్ధరించుకోవాలని సూచించారు. అందులో భాగంగా ఈనెల 20న శంషాబాద్‌లో సమరశంఖం పేరిట బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, తిరుపతి, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



పతకాలతో విద్యార్థులు

మెదక్ కలెక్టరేట్: జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఎల్లో బెల్ట్ కటాస్ విభాగంలో పట్టణానికి చెందిన లికిత్‌కుమార్ (వెండి), సాయిసుధీర్ (కాంస్య), హర్షవర్ధన్ (కాంస్య), బ్లూబెల్ట్‌లో శ్రీచరణ్, శివసాయి, సాయిచంద్రం (కాంస్య), స్పైరింగ్ విభాగంలో లికిత్ (వెండి), ఎబినేజర్ (వెండి), వివాస్వాయ్ (కాంస్య), అశ్రిల్ (వెండి), రవితేజ (కాంస్య), సీనియర్ స్పైరింగ్ విభాగంలో శ్రీవివేక్ తేజవర్ధన్ (వెండి), సాయిరేవంత్ (కాంస్యం), భానుతేజ (కాంస్య) పతకాలు సాధించారని కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారిని శిక్షకులు నగేశ్, ప్రతాప్‌సింగ్, అశోక్, రియాజ్, సంతోష్, నవీన్ విద్యాసాగర్ అభినందించారు.